# కొత్తపొద్దు పొడిచింది



సదానంద్ శారద



"సూరమ్మా..." అని మా అవ్వ పిల్వంగనే నా గుండెల రాయి పడింది.

ఆడికి మా సెల్లె అన్యాయ అననే అన్నది—

"అక్కా! అవ్వ లేస్తే నోరు నెత్తిల పెట్టుకుంటదే... సప్పుడు జేక పడుకో..." అని—

నా పాణం ఆగలే—

అటు కరకర పొద్దు పొడ్వక ముందుగాల్నె సెంద్రయ్య గొడ్ల తోలుకుంట పొత్తడు— మా ఆకిట్లనించే పోతుడు!

దున్నే కాలమాయె— ఎగిల్లిబారంగనే లేచిపోతడు.

తన గొడ్లేందో... తన దారేందో...! ఎటూ సూడడు!

ఆనికోసం పెద్దర్వాజ కాడ నిల్సుంటనా... ఆకిలూడ్చి... అలుకుజల్లి... ముగ్గులు పెడ్తనా... ఆడు ఆకిల్ని సూడడు— ముగ్గుల్ని సూడడు సరాయించినా తల్కాయ తిప్పడు—

మొగమైనా సూడడు—

ఆడికేమైంది?

సిన్నప్పుడు నాతోని ఓనబద్దులు ఆడినోడే— సిర్రగోనె ఆడినోడే— సెర్ల ఈతలు కొట్టినోడే— మండెకు నీళ్ల పోసినోడే— సింతపల్క పండ్లకు నాతోని బోళ్ల ఎంబడి, గట్ల ఎంబడి తిర్గినోడే!

నాతోని ఆడు బొడ్డెమ్మను ఆడరాలేదా— బతుకమ్మ ఆడరాలేదా!

ఆడపోరగాండ్లతోని నీకు సోపతేందిరా అని ఎవలన్నా అంటే ఇన్నడా! ఇనక మాతోనె తిర్గిన సెంద్రయ్య ఇయ్యాల గిట్లైందుకయిండు?

నాతోని మాటలు మానేసిండు— ఆటలు మానేసిండు— గుండెల ముల్లు నాటేసిండు—

ఆనితోని ఆటపాటలు యాదికొస్తయి— బువ్వ ముందు కూసుంటనా— బుక్క దిగది— పక్కమీద పండుకుంటనా నిద్రపట్టది—

ఆడు నా నీడ సూత్తనే బెదురుగొడ్డు అయితాండు!

ఇయ్యాల సెంద్రయ్య మా ఆకిట్ల నుంచి పోయేటప్పుడు ఆనికి ఎదురంగ నిల్సుంట ఏమంటడో సూత్త— ఎందుకు మాతోని మాట్లాడ్త లేడో అడుగుత— ఇట్ల అనుకోబట్టి అయిదురోజులాయె— ఆరురోజులాయె... ఒక్కొక్క పూవేసి సందమావలెక్క ఏడు రోజులాయె...!

పొద్దుగాల్నె లేసి ఆడొచ్చేతాలకు ఆకిట్ల నిల్సుందామంటె ఓనాడు అవ్వ ఆడుండె— ఓనాడు అయ్యుండె— లేకుంటె ఆ యాళ్లకు నాకేదో పనివుండె!...

ఇయ్యాల సెంద్రయ్యను ఇద్వ— నిలబెట్టి అడుగుత... అనుకొని రొండురోజుల కాంచి గోరుకొయ్యలు వుండంగనె లేత్తాన—

దబ్బదబ్బ ఆకిలూడ్సి... అలుకుసల్లి... పెద్ద పెద్ద ముగ్గులేసి పెడ్తే.... నా గుండెను తొక్కి పోయినట్లు... గా ముగ్గుల తొక్కుకుంట పోతాండుగాని... గీడ సూరమ్మనే సిన్నప్పటి దోస్తానీ వున్నదని సూత్తాండా? ఉహూ... అని గొడ్లేందే... ఆడేందో!

ఇయ్యాల మా అవ్వకెందుకో ఎగిల్లి బారంగనే మేల్కచ్చింది—

అవ్వ మెసులుతాందే లేవకు లేవకు అని మా సెల్లె అన్సూరి సెప్పింది—

దాన్ని అనుసూయ అనేకంటె అన్సూరి అంటేనే సెల్లే. అని పిల్సినట్లుంటది నాకు.

మా సెల్లె గట్ల అనంగనే మెసులకుండ కూసింతసేపు పడుకున్న.

ఇక అవ్వ మళ్ల నిద్రబోయింది—

గప్పుడు లేసిన—

దబదబ మొగం కడుక్కుంటి—

తలగూడ ముద్సుకుంటి— జడ యేసుకుంటి— బొట్టు పెట్టుకుంటి....

మా అవ్వ కండ్లు తెర్సి గదంత సూసినట్లున్నది—

''గింత పొద్దుగాల్నె దువ్వుకున్నవేంది బిడ్డా?'' అని అడిగింది.

''అలుకు సల్లి ముగ్గులేస్త అవ్వా—'' అన్న—

''అలుకు సల్లి ముగ్గులేసే దాన్కి జెడేసుకోని.. బొట్టు పెట్టుకోవాల్నా బిడ్డా?'' అని మా అవ్వ సోద్యంగ సూసింది.


''ఏం లేదవ్వా... నెత్తి కరుత్తాంటె జెర దువ్వుకున్ననే.... మొగమంత సిటసిట పెడ్తాంటె కీడక్కోని బొట్టు పెట్టుకున్ననే... పడుకో అవ్వా... నవ్వు పడుకోమే—'' అన్న.

మా అవ్వ పడుకోలే—

లేపి సవురం దులిపి సిగ ముద్సుకున్నది—

''మారె... ఇంగేం కన్నంటుకుంటది బిడ్డా....'' అని సెంబు పట్టుకోని అవుతలకిపోయింది—

గదే సందు అనుకోని సెంద్రయ్య జాడ సూసుకుంట ఆకిలూడ్సిన—



అలుకు సల్లిన—
ముగ్గులు పెట్టిన—
ఏసిన ముగ్గుల పెడగొట్టి మల్లమల్ల ఏసిన—
సెంద్రయ్య రాలే!
నా గుండె డబడబ కొట్టుకుంటాంది—
సెంద్రయ్య ఇగ దిగడు అగ దిగడు—
అవుతలకి పోయిన మా అయ్య రాకముందు... మా అవ్వ రాకముందు సెంద్రయ్య వొచ్చేదుంటే బాగుండు— అనుకున్న—
మా అవ్వ వొచ్చిందిగాని సెంద్రయ్య రాలే—
సెంద్రయ్య కేమైందో అని ఇక దిగులుపట్టింది—
కూసుండనీయది—
నిల్సుండనీయది—
మా అవ్వ కుంపటి గెల్లగించి సుట్ట అంటించుకున్నది.
నా గుండె గూడగా కుంపటి వోలె మండుతాంది...
గప్పుడు సెంద్రయ్య గొడ్లను తోలుకుంట వొచ్చిండు—
'సెంద్రయ్య' అని గట్టిగ పిల్సిన అనుకున్న.
కాని పిల్వలె—
నా గొంతికల్నె గా పిలుపు కూసుండిపాయె!—
దబ్బ దబ్బ వురికి—
పెద్దర్వాజ కాడికిపోయి తొంగిసూసిన—
సెంద్రయ్య గొడ్ల తోలుకుంట వెల్లిపోతాండు—
ఎన్కకు తిర్గి సూస్తడని ఆశపడ్డ—
ఊహూ...
సూడలే—
తన దారేందో తవేందో....
గొడ్లు తోలుకుంట పోతనే వున్నడు—
బొత్తిగ గొడ్లల్ల గొడ్డయి పోయిండు సెంద్రయ్య.
గొడ్డయినా గోస ఇంటదిగాని... గంతకంటె కటీనం... రాయై పోయిండు సెంద్రయ్య!
సందు మలుపు తిర్గేదాక గట్లనే సూసుకుంట నిల్సున్న—
సెంద్రయ్య ఒక్క పారన్న ఎన్కకు తిర్గి సూడలే—
ఏమయింది సెంద్రయ్యకు?....

సెంద్రయ్య కనుమరుగుకాంగానే నా కండ్లు పీకటయినై...
ఎంత మారిపోయినవు సెంద్రయ్యా!
మన ఆటలు పాటలు గింతల్నే మర్సినవా??
మన సిన్నతనాన్ని మర్సినవా?
నీ సూరమ్మను యాదిల్సించి సెడిపేసినవా?
ఎవలేమన్నా సెవిన పెట్టనోడివి...
నన్ను సూడందే మొగం కడుక్కోనోడివి....!
నన్ను సూడందే బువ్వ ముట్టనోడివి....!
గిట్ల పరాయి మనిసి లెక్క సూడకుంటనే...మా ఇంటి ముందునుంచి పోతానవు!
ఈడ నీకు తెల్సినోళ్లు... నీకు అయినోళ్లు ఎవలూ లేనట్టే పోతానవు...!
మందలించవు!
జెరసేపన్నా నిలబడవు!
జెర పక్కకన్న తిర్గి సూడవు!...
నా పాణం ఎంత తల్లిడిల్లుతాందో నీకెట్ల ఎర్కయితది?
నా గుండె ఎట్ల గుబగుబ కొట్టుకుంటాందో నీకెట్ల ఎర్కయితది?
నీకేమైంది సెంద్రయ్య?
నిన్ను ఎవలేమన్నరు సెంద్రయ్యా!
అనుకుంట వరిశంతసేపు అట్లనే నిల్సున్న—
"అక్కా! గాడ నిలబడి సూత్తానవేందే?" మా అన్నూరి ఎన్కనించి పిల్సి అడిగింది—



## పొరపాటు!

డాక్టర్ అయోమయాన్ని నిలదీసి అడిగాడు పేషెంట్ అప్పారావ్ "మీరిచ్చిన మందులు వాడాక నా జబ్బు ఎక్కువైందేమిటి?"
"అయ్యో... పొరపాటున నేను వాడే మందుల చీటీ నీకిచ్చేశానమకుంటా!"
"ఆ... !!!"

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

దానికన్నీ ఎర్కే—
గాని ఎర్కలేనట్లే నాట్కమాడ్తంది—
అక్కా గాడెందుకు నిల్సున్నవు? గీడెందుకు కూసున్నవు అని అడుగుతది—
ఎందుకు నిల్సున్ననో దానికి తెల్వదా?
ఎందుకు కూసుంటనో దానికి తెల్వదా?
''అక్కా... ఎట్లనో వున్నవేందే?'' అని అడుగుతది—
ఎందుకు గట్లుంటనో దానికి తెల్వదా?
తెల్సు—
దానికన్నీ ఎరికే—
అవ్వతో గయన్నీ అది సేప్పేదికాదు—
అయ్యతో గయన్నీ అది సెప్పేదికాదు—
దానికి నేనంటే పాణం—
అన్నీ కడుపుల పెట్టుకుంటది—
నేను బుగులుపడ్తె సముదాయించాలని సూత్తది—
నా గుండె బరువు దింపాల్నని సూత్తది—
కాని అది సిన్నది!
ఎన్కకచ్చిన... పందిరి గుంజకానుకోని నిల్సున్నా—
కండ్లు మూస్కుంటె టప టప నీళ్లు రాలినయి...
కొంగుతోని తుడ్సుకున్న—
మా అన్నారి వోరెల్లబెట్టి సూత్తాంది—
సంతల కాటగల్సిన పోరి లెక్క అయిన! నా గుండె గుటగుట కొట్టుకుంటాంది—
''మందెకు నీళ్లు వొయ్య బోవాలన్నట— అవ్వ జెప్పున తయారుకమ్మన్నది—''
మా అన్నారి గుసగుస సెప్పింది.
గా మాట ఇంటె ఇదివరకు ఏనుగెక్కినంత సంబరమయ్యేది—
సెంద్రయ్య, నేను సెట్టపట్టాలు ఏసుకొని గాపనులన్నీ సేసెటోళ్లం—
నేను నీళ్లు సెత్తాంటె సెంద్రయ్య మందెలకు నీళ్లు పోసెటోడు—
సెంద్రయ్య సేదుతాంటె నేను నీళ్లు పోసేదాన్ని—
గిప్పుడు మా మందెలు దూరమయినై—
సెంద్రయ్య దూరమయిండు—
పాణానికి పాణం లెక్క వుండెటోళ్లం—
పగోళ్ల లెక్క అయినం—
ఆళ్ల మాట ఎత్తుతె మా అయ్య కూడ మండిపడ్తాండు—

గావాళ్ల ఇంట్లగూడ గిట్లనే గావచ్చు—
ఏమయింది మా వూరికి?
ఎందుకు గిట్ల ఇండ్లు ఇండ్లు పాసిపోతానయి—
ఒగరంటె ఒగరికి పడ్తలేదు!
పాలు నీళ్ల లెక్క కల్సివుండెటోళ్లు పాములెక్క బుసలు కొడ్తాండ్లు—!!
“న్నే నాను సెల్లే— నువ్వే పో—” అన్న—
మా అన్సూరి నన్ను ఎగాదిగా సూసి—
“ఒంటిమీన తెల్వి వున్నదా లేదే అక్కా?” అని అడిగింది—
“అయ్య ఇంటెలొల్లి అయితది— జెప్పున తయారుగా పోదాం.” అనె—
రాకపోతె గుంజకపోత అన్నట్లు సూసె—

నాకంటె మా సెల్లె అన్సూరి మూడేండ్లు సిన్నది. గాని నాకంటె ఇంక బెత్తెడు ఎక్కువనే వుంటది— నాకంటె ఎర్రగుంటది— తెల్వనోళ్లు అదే అక్క నేనే సెల్లె అనుకుంటారు—

నా సెల్లె అన్సూరి నన్ను అక్క లెక్క మందలిస్తది— తల్లి లెక్క బుదుగరిస్తది—
నా కాలుకు దెబ్బ తలుగుతె దాని కండ్లె నీళ్లొస్తయి...
నన్ను అయ్య తిడ్తె నాకంటె ఎక్కువ గదే బుగులువడ్తది—
గందుకే— “అయ్య తిట్తడు పా అక్కా—” అని బలిమిసేసింది.
నాకు కాళ్లు రాలే—
బలిమీటికి గూడ పోబుద్దిగాలే—
మా సెల్లె అన్సూరి సల్లగాలి లెక్క ముట్టుకుంటె సాలు... బడబడ ఏడ్సెటట్టున్న!

## కరెన్సీ



*డబ్బులు కాగితాల రూపంలో(నోటు రూపంలో) తొలిసారి చైనాలో ముద్రింపబడింది. 13వ శతాబ్దంలో చైనాని దర్శించిన మార్కోపోలో దీన్ని గూర్చి యూరప్ వాసులకి తెల్పాడు. 'ఆవ్ స్వెడన్' అనే బ్యాంకు 1658లో బ్యాంకు నోటుని జారీ చేసింది.*

—అచ్యుతుని రాజ్యశ్రీ

సెంౘదయ్య నాకు దూరమయిండు.
సెంౘదయ్య నన్ను మర్సిండు.
గా సంగతి తాసుపాములెక్క పెయ్యంత పాకుతాంది.
గుట్ట లెక్క ఎదెంల కూసున్నది.
''సెంౘదయ్య గిట్లైందుకయిండో నీకెర్కనా?''
మా అమ్మారి అడుగంగనె నాకు పోయిన పావాలు లేసి వచ్చినై.
ఊరి సంగతులు తెల్సుకునే దాంట్ల మా అమ్మారి నాకంటె శానా పుశారు.
ఏంది సెల్లె! ఏమన్నవే! అన్నట్లు దాని మొకం జూసిన.
''నాకంత ఎర్కే. బాయికాడ సెప్తపా'' అన్నది.
గామాట ఇక ౘ-ౘతం లెక్క పని జేస్తదని మా అమ్మారికి తెల్సు.
గందుకే అది మందె కాడికి పోదాం దా. అక్క అని నన్ను బతిమాలతే బామాలతే
మనిసెంట నీడ వడిసినట్లు ఇక దావెంట నేను నడుస్తనని మా అమ్మారికి తెల్సు.
గది ఓరగంట నమసూసుకుంట జెప్పజెప్పున తయారయింది.
జెడేయమన్నది.
ఏసిన
సెంౘదయ్య గిట్లైందుకయిండో నీకెర్కేనా? అని అడుగంగనే అనుకున్నా.
ఇది నా గుండెల్లో గుండె!
పావంల పావం.
గందుకే నా బుగులు అది పడి...గా సంగతులు ఇశారించింది.
సెంౘదయ్య గిట్లైందుకయిండో తెల్సుకున్నది.
''ఏంది సెల్లె... ఏం సంగతో సెప్పవా?''
దాని కడుపుల తల పెట్టి అడిగిన.
దాని గదుమ పట్టుకొని బతిమాలిన.
అది నానలే
నా సంగతేందో సెప్పలే.
ఇంగ ఏం సేద్దును,
మీదికెల్లి బెదిరించబట్టింది.
''మవ్వగన్క నాతోటి రాకుంటె గా సంగతేందో నీకు సెప్పనే సెప్ప''
''ఒత్తనే.. ఒట్టు... నీ తోడు నాతోడు అవ్వతోడు'' అన్న
''జెర సెప్పరాదే'' అని గీమాలిన.
గీమాలంగ గీమాలంగ కొసాకరికి జెర కరిగి అన్నదిగకదా.
''అక్క ఈడసెప్తె అవ్వ ఇంటది. అయ్య ఇంటడు'' అని నా మొగం సూసింది.
''అసలే సెంౘదయ్యోళ్ళ వాడంటే అయ్య అగ్గయితాండా గావాళ్ల వూసు ఇంట్ల ఎత్తుతె ఇక వూకుంటడా?'' అని అడిగింది.

నేనన్లే అది నా సెల్లకాదు. అక్క నాకంటే శానా దూరం ఆలోశన సేత్తది.

సెంద్రయ్య మా ఇంటికస్తె కొడుకు లెక్క సూసే మా అయ్య గావాళ్ళ వూసు తియ్యంగనే నిజంగనె మండి పడ్తాండు. ఎందుకట్ల అగ్గిమీద గుగ్గిలం అయితాండు మా అయ్య? నాకేం సమజ్ కాలే.

"ఉన్నవా మావ" అని సెంద్రయ్య రాంగానే.

"దా బిడ్డా కూసో" అనే మా అయ్య బొత్తిగ మారిపోయిండు.

గావాళ్ళ జోలి తీయనియ్యడు.

గట్నుంచి గాలి రానియ్యడు.

ఈళ్ళకేమయింది?

ఎందుకు గిట్ల మారిపోయిండ్లు?

గామాటే మా సెల్లె అన్సూరిని అడిగిన.

"గయన్ని సెప్తగాని నువ్వు జెప్పున రాయే అక్కా" అన్నది అన్సూరి.

సరే అని ఇత్తడి బిందె తీసుకుని దాని ఎంట పోబోయిన

న్రాతీలి తిను తిను అక్కా అంటె బలిమీటకి రొండు ముద్దలు తిన్న.

నోరంత సేదు సేదుగున్నది.

మంచినీళ్ల ఆముదం లెక్క ఆసనవొచ్చినయి.

ఓ బుక్కెడు నీళ్ల తాగంగనె కక్కచ్చినట్లు అయింది.

కూడు సయించది.

నీళ్ల మింగలేక పోతాన

మా అన్సూరి ఓరగంట నన్ను సూడబట్టింది.

అవ్వ తిడ్తతే అని సైగ చేసింది.



కండ్లు మూసుకుని రొండు బుక్కల నీళ్ల గుటగుటమింగి పడుకున్న.
ఇయ్యాల పొద్దుగాల లేసిన కాన్నించి పెయ్యి సొలికినట్లయితాంది.
కండ్లకు సీకటస్తాంది.
కింద పడిపోతనా ఏంది కాళ్లెయ్యి వొణకబట్టె.

అంతలా మా అవ్వ నన్ను ఎన్కకు పిల్సింది.
"సూరమ్మా మవ్వుందు బిడ్డా అయ్యకు సద్ది కొంటబోదువు" అన్నది.
"మండెకు నీళ్ల పోసొచ్చి కొంట బోతా అవ్వా" అన్న.
"నా పానంల ఎట్లనో వున్నది బిడ్డా. పొయ్యి రాజేసి ఎసరు పెడ్తువు వుందు బిడ్డా"
ఎగిరిపోతున్న నా రెక్కల్ని ఇరిసినట్లయింది.
ఉరుకుతున్న నా కాళ్ళను నరికి నట్లయింది.
మండే నా ఎద మీద కుంపటి బోర్లించినట్టయింది.
మా అవ్వ నన్ను అన్వారితోని పోవద్దనె. పగబట్టినట్లే మాట్లాడే.
పోతనే అవ్వా అంటే ఈడ పనెవ్వతి సేత్తది అనబట్టె.
అవ్వ జెప్పున్నే వొత్తనే పెల్లెతోని పోనియె అంటే ఇల్లే.
ఇగ నేనేం జేద్దును.
మా పెల్లె అన్వారి మొగం జూసిన.
దానికి నోట మాటరాలే
"పెల్లే ఒక్కతి నీళ్లెట్ల పేది పోస్తది అవ్వా? నేను పోతె ఇద్దరం జల్దిన వొస్తం" అంటె మా అవ్వ ఇల్లే.
బైటి పన్లకు మా అవ్వ నన్ను పోనిస్తలేదు.
మా పెల్లె తోటి గూడ పోనీయది.
ఎటు పోవాలన్న మా పెల్లెనే గెదుముతాంది.
మా అన్వారి ఒక్కతె మండెకు నీళ్ల వొయ్య బాయికాడకి పోయింది.
నేను పిడుకలు తెచ్చి పొయ్యి రాజేసిన గట్కకు ఎసరు పెట్టిన.
పొయ్యి వూదే గొట్టం ఏడబెట్టిందో అన్వారి దొర్కలే.
పొయ్యి కాన్నే వుండేది.
నోటితోని వూదుకుంటూ జేరిన
నా కళ్లు మండినాయ్. బిగబిగ మండినాయ్.
సెందూరం లెక్క ఎర్రంగయినయి.
మంటలు మండినయి.
గవి పొగతోనే ఎర్రబల్లే.
పొద ఆగలే.
ఎద్సుకుంట మంట వూదిన



సెంపల మీనకి జార్తాన్న కన్నీళ్ళ తుడ్చుకుంట పొయ్యి వూదబట్టిన.

సెంద్రయ్య గట్లెందుక మారిందు?

ఒగ జగడంకాలె

ఆళ్ళను మేం అన్లె. మమ్ముల గావాళ్లు ఏమన్లే.

మీరెందుకు సూడకుంట పోతాండు. గదెందో అన్నూరి సెప్తనవే
జెల్దిన తెల్వకపాయె
నేనేం తప్పు జేసిన?
సెంద్రయ్యకు నా మీద గంత కోపం దేనికి?
గీ ఎడమొగం పెడమొగం ఎందుకు?
గయన్నీ తవ్వుతాండె ఏద్పు ఆగలే!
కడుపుల అదురు తగ్గెదాంక ఎద్పుకుంట కూసున్న
గట్లక సల్లపోసుకుని వుల్లిగడ్డ కొరుక్కుంటూ మా అయ్య ఇట్టంగ తింటడు.
మాకు పాడి లేకపాయె.
అవుతలి వాడకు పెరుగు తేపోయేదాన్ని. సెంద్రయ్య ఇంట్ల పెరుగు తెచ్చేదాన్ని.
గియ్యాల ఆ వాడకే పోవద్దంటడు మా అయ్య.
మా అన్నూరిని కూడా పోవద్దు అన్నడు.
గావాడ కాంచి వచ్చే కాకి మా ఇంటి మీన వాల్తె గూడ మా అయ్య అగ్గి అయితాండు.
అన్నదమ్ముల్లెక్క కల్పుండె ఆవాడోల్లకు ఈ వాడోళ్ళకు ఏమయింది? గిట్లయిపోయిరి!!
సిన్నప్పట్నించి నా కాలు ఒక్క కాడ నిల్వకపోయేది. పొలం గట్ల ఎంబడి కుంట కట్ట ఎంబడి తిర్గేదాన్ని. సెరువు నీళ్ళకు పోయేదాన్ని. గప్పుడు ఎన్నో సంగతులు... ముచ్చట్లు తెల్సేవి.
ఆడోళ్ళం శానా మందిమి. ఆడ కూడ్తంగదా. వూరి ముచ్చట్లన్నీ వచ్చేటియి.
గిప్పుడు మా అన్నూరి ఒక్కతే నీళ్ళకు పోతాంది.
దానికి ఊళ్ళ జరిగే సంగతులు నా కన్న ఎక్కువ తెల్తుయి.
''సూరమ్మా గట్క మాడి పోతాంది కాదె''
మా అవ్వ మొత్తుకున్నది.
దిగ్గున వులికిపడి
పొయ్యి దిక్కు సూసిన.
మసిమంత పేగు ఏడుందో
కంచుళ్ళ పక్కలేదు. గిన్నెల కిందలేదు.

కొంగు పట్టి గట్క అటికె దించిన
సెయ్యి సురుక్కువన్నది.
''కాలివాది బిడ్డా?''
మా అవ్వ గాబరా పడ్డది.
సెయ్యి పట్టుకుని వూదింది.

''ఈ పోరీ మసిబంత గుడ్డ ఏడేసింది?'' అని అటిటు సూసింది మా అవ్వ.

అది కూర కంచుదు కింద దొర్కింది.

''గీదున్నది బిడ్డా... కొంగుతోని పొయ్యి మీని అట్కె దించకు... ఇంకోపారి...''

మా అవ్వ అన్నదానికి తలూపిన

''ఓవ్వ ఏం కూర సేయనే'' అని అడిగిన

''ఏం కూర సేత్తవు బిడ్డా... అమ్మబోతె అడివి, కొనబోతే కొరివి. ఏం కూరలు వారలు దొర్కుతయి ఏం అందుతయి'' అని ఇసారించింది మా అవ్వ.

మళ్ళ ఏం గ్యాపకం వచ్చిందో

''సూరమ్మా'' అని పిల్చింది.

''ఏందవ్వా'' అన్న

''మన సెట్టుకు పిక్కుదుగాయ ఏవన్నా ఎల్తదేమో సూసినావ్?''

''మొన్ననే అన్నీ తెంపి వండినం కాదవ్వా''

''ఆనిక్కాయ గిట్ట పడిందో సూసినవా?''

సూసినావ అని మా అవ్వ అనకముందే ఇంకోపారి ఇంకోపారి అయితె ఆనిగె పందిరి మీదన పడేదాన్ని.


ఆకుల సందుల దాక్కున్న కాయెను పట్టుకొనేదాన్ని.

గిప్పుదు నా మనసు సలిప పుందు లెక్కున్నది.

ఆనిగె తీగ కాడికి ఏడబోదు

బీర తీగ కాడికి ఏడబోదు!

గీ అమ్మారి ఎంత టక్కరిది.



## దెయ్యం!

రాజారావుని అప్పారావు వ్యంగ్యంగా అడిగాడు. 'ఆ మ్మ బావ్‌గాడు శ్మశానంలో ఇల్లు కట్టాడేంటి! బాగువడా లనే!!!?''

''బతికుండగానే పీక్కుతినే మనలాంటి మనుషులకన్నా దెయ్యాలే నయమని!!!!'

''ఆ ....!!!''

—పోసి (విశాఖపట్నం)

దానికి ఎర్కాయిన సంగతి నాకు గిన్ని దినాలకాంచి సెప్పకుండ దాసింది.

''జెర సూసిరాపో బిడ్డా నాకండ్లు మసకయినై'' అన్నది.

''పో బిడ్డ పోవే...'' అని గెదిమింది మా అవ్వ.

సెంగుసెంగున లేడి లెక్క గెంతుకుంటూ పెరట్లకు పోయెదాన్ని.

గట్ల పోతననుకున్నది మా అవ్వ.

మా అవ్వకేం ఎర్క నా పాణం గిలగిల కొట్టుకుంటాందని... కండ్లల్లకెల్లి పొగలెల్లినట్లు అయితాందని.

''జెర సూడుపో బిడ్డా'' అన్నది మళ్లీ.

నేను లేసి ఆనిగె పందిరి కాడికి పోయిన.

ఒగ ఆకు మీన బగ్గ బలిసిన ఆకు తేలు అగుపించింది.

తొడిమ కాడికి గా ఆకును తెంపి ఆకుతేలు తోటి పెంట మీద పడేసిన

రాయేసి కొట్టిన

కొసనుంత సూయించిన

ఆకుల సందులున్న ఆ నిగె కాయకోసి కొంటబోయిన

ఆనిక్కాయల పాలు పోసి వొండమంది అవ్వ.

పాలు అవ్వే తెచ్చింది.

ఇగ వొంట పనిల పడ్డ

కాడి కింది ఎద్దు లెక్క వొంచిన తల ఎత్తలే పాలు పోసి ఆనిక్కాయ కూరొండిన, ముంతల పెరుగు దీసి సల్లజేసిన.

నేను మా అయ్యకు సద్ది కొంటబోతానని తయారైతాన... మా సెల్లె అన్నూరి మండెకు నీళు పోసి వచ్చింది.

''ఓవ్వ పొలం కాడికి సెల్లనుగూడ తీస్కపోతనే'' అన్న.

''ఎందుకు బిడ్డా? ఇద్దరెందుకే పోతే నువ్వన్న పో లేకుంటే దాన్నన్న పంపు'' అన్నది అవ్వ.

''ఇప్పటిదాంక నీళ్ల పోసి పోసి వొచ్చె. ఇగ అదెందుకు తియి నేనే పోతా'' అన్న.

రాతెండి గిన్నెల గట్క సిన్న సిల్వేరి గిన్నెల కూర ముంత సల్లదీసుకుని మా అయ్యకు సద్ది కొంటబోయిన

అన్నూరిని గట్క తాగేతందుకు పిల్చింది అవ్వ.

''అక్క తాగిందా'' అని అడుగుతాంది అన్నూరి.

''లే''

''పడిగడుపున సద్దికొంటబోతాందా?''

''లే...సలి బువ్వంటే తివెగద... మువ్వ గూరెసుకోనన్న తిను — అంబలన్న సేసుకోని తాగు—'' అంటాంది మా అవ్వ—

సద్ది పట్టుకోని ఎనుగు దాటిన—

ఇగ నేనొక్కదాన్నే పొలం కాడికి మా అయ్యకు సద్ది కొంటవోతి—

నన్ను సూసి గొడ్లను ఇప్పి నీడకు గొట్టి— మా అయ్య కాలువల కాళ్ల సేతులు కడుక్కున్నడు—

రుమాలు తీసి మొగం, కాల్లు సేతులు తుడుసుకున్నడు—

తుమ్మ సెట్టు నీడల కూసున్నడు—

నేను సద్దిమూట ఇప్పి అయ్యముందల పెట్టిన—

''నువ్వు తిన్నవా బిడ్డా?'' అని అడిగిండు మా అయ్య—

తలూపిన—

''సెల్లె తిన్నదా?''?

''వొచ్చేటప్పుడు తింటాంది—''

''మీ అవ్వ?''?

''ఇంక తిన్లే...''


మా అయ్య బువ్వ తినుకుంట తినుకుంట నా దిక్కు ఒకపారి సూసిండు—

''ఎట్లనో వున్నవు బిడ్డా?'' అని అడిగిండు.

మా అయ్య గంత మంచిగ అడుగంగనే నా పుట్టెడు బుగులు పోయెనట్లాయె... జెర వుశారు అనిపించె—

గట్టుమీన రాలిన తుమ్మ పూలు బంగారి దుద్దుల్లెక్క వున్నయి—

## వీడని బంధం



ఆస్ట్రియాలోని ప్రేమపక్షులు మోనికా, పీటర్ కారులో జోరుగా షికారు వెళ్తూ బ్రేకులు వేయటం మర్చిపోతే, 60 అడుగుల వెడల్పు, 20 మీటర్ల పొడవు నది బ్రిడ్జి మీంచి దొర్లుకుంటూ కారువెళ్ళి స్టేవర్ నదిలో బుడుంగుమంది. అంతె ఆ జంట కారు అద్దాలు బద్దలు కొట్టి ఈత కొట్టుకుంటూ బైటపడ్డారు.

—అచ్యుతుని రాజ్యశ్రీ

ఆడాడ అగుపించె తుమ్మకాయలు నివసింత కాయల్లెక్కున్నయి—

గా వాటిని మేం సిన్నప్పుడు కడాల్లెక్క కాళ్లకు సుట్టుకునేటోళ్లం—

తుమ్మ బంక సీసలల్ల, సిప్పలల్ల పట్టి సెంద్రయ్య... బడిసెప్పే సారుకు ఇచ్చెటోడు—

సెంద్రయ్య కొద్దిగ సదువుకున్నడు — మా అయ్య లెక్కనె వాల్లయ్యకు సదువంటె సెడ్డ కోపం — గీ సదువు కూడు బెడ్తదా కుమ్ము బెడ్తదా అంటడు—

మా అయ్యలకు సదువు రాదు—

మమ్మల సదువుకోనియ్యలే—

ఆడికి సెంద్రయ్య జెర అదురుట్టం వున్నోడె — నాలుగు అచ్చురం ముక్కలు నేర్చుకున్నడు—

"ఏందో సోంచాయిస్తానవు? ఎట్లనో వున్నవు బిడ్డా?"— మళ్లా అడిగిండు మా అయ్య—

ఉలికి పడి సూసిన—

"ఏం లేదయ్య—" అన్న—

అయ్యలంతా గింతే!—

పోరగాళ్లు మా మాట ఇనాలె అనుకుంటరుగాని, పోరగాళ్ల మనసుల సమజ్ సేసుకోరు—

నేను గనుక గిప్పుడు సెంద్రయ్య జోలి తీస్తే మా అయ్య గింత మంచిగ మాట్లాడ్తడా?

బిడ్డా ఎట్లనో వున్నవు అని గుండె దేవినట్లు అడుగుతాడా?

మా అయ్య బువ్వతిని... ఇత్తడి సెంబెడు నీళ్ల తాగి బేవ్ అని బేవ్‌లు తీసిండు—

తుమ్మ సెట్టు నీడల కూసోని సుట్ట తాగిండు—

రుమాలు పర్చుకోని జెరసేపు ఒరిగిండు—

నేను కాలువకాడ సద్దిగిన్నెలు కడిగిన— గుడ్డల కట్టుకున్న—

"ఓయ్య పోతాన్నే..." అని సెప్పిన—

మా అయ్యతలూపిండు—

"బద్రంగా పో బిడ్డా —" అన్నాడు—

"ముండ్లిరుకుతయి... సెప్పులేసుకున్నావా?'? అని కాళ్లదిక్కు సూసిండు—

నా కళ్లకు మా అవ్వ సెప్పులున్నయి— మొన్న మొన్ననే ముడిపించుకున్నది మా అవ్వ— మా సెల్లె గూడా గీ సెప్పులే ఏసుకుంటది...

మా అయ్యయే... శానా పాత సెప్పులు — ముడిపించుకోడు—

గొడ్లు నీడల పడుకోని నెమరేస్తానయి...

ఒరి గడ్డి కట్ట ఇప్పి ఏసిన నా దిక్కు సూసినయి— సంబరపడో ఏమో!

ఎగిల్లి వారంగ గొడ్ల తోలుకోని మా ఆకిట్ల నుంచి పోయే సెంద్రయ్య యాదికొచ్చి మనసు కలకల మంది—

వాలకు మొగమేసి వాలోపల వేనే కుములుకుంట నడుత్తాన—

మోదుగుల గూడెం దాటిన—

సవుడు బూములు దాటిన.

సెల్కలు దాటిన...

వాగొడ్డుకు వొచ్చిన—

రోమాలు నిక్క బొడ్సెటట్టు గాలి సల్లంగ తాకింది—

పెయ్యంత ఇర్రిరుమన్నది—

గా వాగు దాత్తె ఇగ మా వూరు దగ్గర్నే!—

వాగుల దిగబోతాన—

ఎన్కనుంచి నీడ పడింది—

ఎన్కకు తిరిగి సూస్తిని గద గుండె ఆగినంత పనయింది—

నా కండ్లను వేనే నమ్మలే—


రెప్పలు కొట్టుకోకుంట గట్లనే విర్సినై...

గిది కలా?

తెల్విలోనే వున్ననా?

ఎన్క సెంద్రయ్య నిలబడి వున్నడు!

సెం...్ర ద...య్యా.. అని నా పెదిమలు వణికినై—




సెంద్రయ్య కండ్లల్లకు సూసిన—
నన్ను మర్సిపోలేదని గా కండ్లు సెప్పినై...
నేను యాదిల్నే వున్ననని గా సూపులు సెప్పినై...
సెంద్రయ్య నా కండ్లల్లకు సూసిందు...
సిన్నప్పటి నుంచి ఎరుకున్న సెంద్రయ్య లెక్క సూసిందు—
నేనంటె ఇట్టపడే చంద్రయ్య లెక్కసూసిందు...
బొడ్డెమ్మ నాడిన సెంద్రయ్య లెక్క సూసిందు....
బొంగ్రాలు ఆడిన సెంద్రయ్యలెక్క సూసిందు...
బతుకమ్మ నాడిన చంద్రయ్య లెక్క సూసిందు...
బంతిపూలు కోసి తెచ్చిన సెంద్రయ్యలెక్క సూసిందు...
నా కాలు ముల్లు తీసిన సెంద్రయ్య లెక్క సూసిందు...
నా పాణంల పాణం లెక్క సూసిందు...
"బాగున్నవా సూరమ్మా..." అని అడిగినట్లే వున్నది గా సూపు—
నా నోట మాట రాలే—
నా గుండె దడ దడ కొట్టుకోబట్టింది
నా గొంతుకల తడారిపోబట్టింది.
గొంతంత పెకిలించుకుంటూన—
"మా ఇంటికెందుకు వొత్తలేవూ?" అని అడుగుదామనుకున్న...
గా మాటపైకి రాలే—
గొంతుకల్నే వుండిపోయింది—
సంబరం పట్టలేక నా కాల్లు సేతులు వొణకబట్టినై—
నా కండ్లు బెదరబట్టినై...
ముక్కుల్నించి వుదుకుదుకు గాలి రాబట్టింది...
పెయ్యంత గాలిల ఎగిరిపోబట్టింది—
సెంద్రయ్యకూ నోట మాట రాలే—
నేను సెంద్రయ్యను కన్నార్పకుండా సూసుకుంట నిల్సున్న—
ఏం మాట్లాడ్తడో అని సెవులు రిక్కించిన...
ఒక్కసారి గట్టిగా దమ్ము తీసిందుసెంద్రయ్య...
ఎందో సెప్పబోయిందు—
అంతేల్లమే వాళ్ల వాడ ఎంకటాద్రి గట్నుంచి వొచ్చిందు...
గాయినను సూసి పప్పున తలంచుకొని సెంద్రయ్య ఆన్నుంచి ఎల్లిపోయిందు.
వాకు ఎడుపచ్చింది.

నా ప్రాణం మళ్లా గిల గిల కొట్టుకోబట్టింది—

పోతాన సెంద్రయ్య దిక్కే సూసుకుంట నోట మాట రాక అట్లనే వొరిసెంత సేపు నిల్సున్న—

మళ్ల గసొంటి సందు దొర్కుతదా?
సెంద్రయ్య నాకు ఒంటరిగ కలిసెనా?
గా ఎంకట్రాది ఇంక జెరసేపయినంక రాకపోయిండు.
గప్పుడే రావల్నా!
సెంద్రయ్య బెదురు గొడ్డు లెక్క గంత బెదిరిపోయిండు!!
ఇసారించుకుంట ఆ వాగొడ్డున కూసున్న—
కూసోని కూసోని జెరసేపయినంక మెల్లంగ లేసి ఇంటి దారి పట్టిన—
అడుగుల అడుగేసుకుంట... అడుగుల అడుగేసుకుంట నడువబట్టిన—
నాలకేసిన తల మీనికెత్తలే—
అడవి నుంచి గొడ్డుపోయినట్టు ఇంటికిపోయిన—
దారిల మన్సుల దిక్కు సూడలే — మాకుల దిక్కు సూడలే—
దొంగలు పడి సొమ్ములు దోసుకుపోయినట్లున్నది నా మనసు.
సెంద్రయ్య కలసి, మాట్లాడక నా గుండెను సెరువు సేసిందు—
మా ఇంటికి వచ్చేటాలకు మా అవ్వ తలకు పోసుకుంటాంది—
పెయ్యికి పోసుకుంటె జెప్పున వొత్తది—
గావాడు అయితారం—



## అవార్డు!

విలేకరి సినిమా హీరోని ఆసక్తిగా ప్రశ్నించాడు "మీకు ఉత్తమ నటుడు అవార్డు రావడానికి కారకులెవరు?"

"నా చిత్రాలకి డూప్ చేస్తున్న నటుడు శ్రమే దానికి కారణం..."

"...!?!"

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

పోశమ్మకు కాయగొట్టనని మొక్కింది మా అవ్వ.. గా పొద్దు అమ్మారికి జెరమొస్తె—
గందుకే ఇయ్యాల తలంటి పోసుకుంటాంది—
మా అమ్మారి రెక్క పట్టుకోని సాయబాను అ(రలకు గుంజుకుపోయిన—
"సెల్లె సెల్లె... సెం(దయ్య నాకు తొవ్వల కలిసిండు గాదు..." అని సెప్పిన—
"మరి మాట్లాడిండా?" అని అడిగింది మా అమ్మారి.
నాకు గుడ్ల నిండ నీళ్లచ్చినయి—
తల్కాయి అడ్డంగ తిప్పిన—
అమ్మారి ఏమో సెప్పబోయింది—
అంతెల్లమె మా అవ్వ నెత్తి గోర్ల కొట్టమని పిలిసింది—
పొద్దుగాల్నే సెప్పింది మా అవ్వ—
ఇయ్యాల పోశమ్మకు కాయగొట్టి రావాలె.. అని — తలకు పోసుకొని వొచ్చింది — గుడికి నన్ను కూడ రమ్మన్నది.
మా అవ్వతోని అమ్మారి, నేను గుడికిపోయినం.
బెల్లం శాక, కల్లు శాక పోసి మా అవ్వ కొబ్బరికాయ కొట్టింది. .
ఇంటికి వచ్చెటాలకు మా అయ్య పొలం కాన్నించి వచ్చిండు.
గొడ్లకు కుడిది పెట్టిండు — పోయెటప్పుడు సందెకాసు తీస్తిమి—
రాంగనే దీపం ముట్టించింది మా అమ్మారి—
మా ఇంట్లకింక కరెంటు రాలే—
గ్యాసునూనె లేదుగావచ్చు దీపం గుడ్డి గుడ్డి అయింది.
సీస తీసి దీపం బుడ్డిల గ్యాసునూనె పోసిన—
మా అయ్య పెయ్యికి పోసుకొని వూళ్లెకు పోయిండు—
మా అయిలత్త బిడ్డ పసిద్ది అయిందంటె అవ్వ వాళ్లింటికి పోయింది.
మా సెల్లె అమ్మారి, నేనే ఇంట్ల ఉన్నం—
"అయితె — సెం(దయ్య నీకు తొవల కలిసిండా? ఏడ?" అన్నది అమ్మారి.
"వాగుకాడ" అని సెప్పిన—
"ఏం మాట్లాడలే..."
తల అడ్డంగా తిప్పిన.
"నువ్వు గూడ మాట్లాడలే...?"
"గంతల్నే అల్లవాడ ఎంకటా(ది కనిపించిండు — సెం(దయ్య సర సర నల్లిపోయిండు... ఇంగ నేను గూడ మాట్లాడలే... జెరసేపుంటె మాట్లాడుదు..."



''ఎంకట్రాది సూపినాడు... గాయినెనె లొల్లి పెట్టించిందు... మనింటికి సెంద్రయ్య వొచ్చుడు పోవుడు సూసి వొళ్ల అయ్యకు సెప్పిండట...''

''గిప్పుడే వొచ్చిండా... సిన్నప్పట్నించి మనింటికి వొత్త లేడా సెంద్రయ్య?''

''అయ్యో నా ఎర్రక్కా... ఊరు మునుపటి లెక్క ఉన్నదనుకుంటున్నవా?''

ఊరికేమైందే అన్నట్లు మా సెల్లె అన్నూరి మొగం సూసిన—

''గానాడు ఆళ్ల అయ్య పేటకు పోయిందు సూడు ఆళ్ల కులపోళ్ల మీటింగని...'' అని సెప్పబట్టింది మా అన్నూరి.

''ఆ...ఆ...''

''అటెంక మన అయ్యను గూడ తోల్క పోయిరి గదా మన కులమోళ్ల మీటింగని...''

''ఆ...''

''అంగో గా నాట్నించే ఆ వాడోల్లు మనం పరాయోళ్లం అయినం — కల్సి ఆడుకున్నం — పాడుకున్నం. ఏనాడన్న మనకు కులాలు గ్యాపకం వొచ్చినాయి? గీ కులాల మీటింగ్‌లు పెట్టి మీ కులం గిదీ అని బాగా జనానికి నూరిపోయబట్టిరి. ఆళ్ల అయ్య ఏమన్నడో, ఆళ్ల కులపోళ్లు ఏమన్నరోగాని సెంద్రయ్య గానాట్నించే కాదక్క మన ఇంటికి వొచ్చుడు బందు సేసిందు — మనతోని మాట్లాడడు బందు సేసిందు.. ఆ ళ్లు ఏరే మనం ఏరే— ఆళ్లదో జాతి — మనదో జాతి లెక్క యినం...'' అని సెప్పింది మా అన్నూరి.

''అట్లనా సెల్లె!— గా మీటింగ్‌లు ఎవలో పెద్ద పెద్దోళ్లే పెటిండ్లట గదా?...''

''గిట్ల మనల పాపుటకే గా కులాల మీటింగ్‌లు పెట్టిండ్లా ఏంది?''

''ఆళ్లకుండె లాబమేందో వాళ్లకుండె పక్కానే గిట్ల కులంకో మీటింగు పెట్టిండ్లు... అటెంక గావ్లాళేమంత్రులు కుత్రులుగా బట్టిరి... మన వూరోళ్లం... అన్నదమ్ముల్లెక్క, అక్క సెల్లెల్లండ్ల లెక్క... ఒక్క కుటుంబం లెక్క కూడి వుండెటోళ్లం ఆయింత గిట్ల పరాయోళ్లం గాబట్టిమి... కోడి పుంజల్లెక్క కొట్లాడుకోబట్టిమి— ఎడ్ల లెక్క కుమ్ముకో బట్టిమి—గా మీటింగ్‌లు జరిగిన కాన్నించే మన వూల్లె లొల్లులు ఎక్కువైనయి— గడ్డివాములు తగులబెట్టుకునుడు... గుతుప కట్టెలు లేపి తల్కాయలు తల్కాయలు పగులగొట్టుకొనుడు. ..ఊరంత మునుపటి లెక్క లేదక్కా''

''గిట్ల ఒగలమీన ఒగలకు అనుమానాలు. పగలు పెరుగబట్టె... కుదుమంటె పండుగనే సెంద్రయ్య అసోంటోళ్లుగూడ గిట్ల కాబట్టిరి..''

''మనం కొట్టుకోని కొట్టుకోని సావటానికేనా గీ కులం మీటింగులు పెడ్తాండ్లు—? మన వుసురు ఆళ్లకు తగులదా... మన సాపెన్లు ఆళ్లకు తగులయా... ఆళ్లు పెద్ద పెద్ద మంత్రులయ్యేతందుకు గీ కులం మీటింగ్‌లు పెట్టి మన తల్కాయల మీన్నించి నడ్సిపోతారు!...''

మా అన్నూరి మండిపడి మండిపడి సెప్పబట్టింది—

సెంద్రయ్య దూరమయిందు అనే కాదు— తల్లి అసోంటి మా ఊళ్లేగీకులం సిచ్చు పెట్టిరి గదా అని రంది పడినం—

మా అన్నూరి ఇంక శాన సంగతులే తెల్సుకున్నది—

''గీ సంగతి ఎర్కేనా అక్కా— సెంద్రయ్య వాడోళ్ళ, మన వాడోళ్ల ఇంతకు మునుపు ఒక్క సంగెంల వుండిరిగదా—''

''ఆ... గా సంగంల ఇత్తనం గింజలు, ఎరువులు ఇచ్చెటోళ్లు—''

''ఆ... బాయిలు తొవ్వుకునేటోళ్లకు సాయం సేసెటోళ్లకు గదా... పైపులు, ఇంజె గిట్ల ఆళ్ళేతెచ్చెటోళ్ల గదా—''

''పొత్తుల బూములు దున్నించేతందుకు మోటారుగూడా తెచ్చెటోళ్లు...''

''ఆ ఆ...గా సంగెం మూలకు పడింది కాదక్కా — గిప్పుడు కులానికో సంగెం పెట్టుకుంటరట— పెట్టుకుంటె మునుపటంత పెద్ద సంగెమయితే పెట్టలేరు గదా — మునుపంటె రైతులందరికి ఒక్క సంగెమే వుండె మన వూళ్లె. ఇప్పుడు గిట్ల ముక్క లైనంక పొత్తుల బూములు దున్నలేరు గదా—''

''ఫీ కులం మీటింగులు పెట్టే ఎన్ని సిక్కులు తెచ్చిండ్లు సెల్లె— మన వూళ్లెసిచ్చు బెట్టేరి — ఆల్లు మంచిగా పట్నంల కూసొని రాజ్జెం ఏలబట్టేరి ... కొట్టుకొని సచ్చేది మనవే గద— ఆల్లకేంది— సిగ్గు లేకుంట పజాసేవ సేత్తావం అంటరు— గిదేనా ఆళ్ల సేసే పజ సేవ...?

''గిదంత ఓట్ల కోసురం ఆడే నాట్కం అక్కా — జనం ముక్కలైతే ఆళ్లకేంది! జనం ఏమైతే ఆళ్లకేంది? రేపు దేశాన్ని గూడ గిట్లనే ముక్కలు సేస్తరక్కా—''

మా సెల్లె అన్నారి సెప్పేటియన్ని ఇంటాంటె పెయ్యి జల్దరియ్యబట్టింది—సదుః రాకపోయిన అంతోఇంతో దేశమంటె ఏందో మాకెర్కలేదా— గాందిమాత్ముడు.. గావాళ్లంత దేశం కోసురం పాణాలు ఇడిస్తె— ఈళ్ల పాణాలు తీయబట్టేరి—



## న్యూబెలూన్!

లావుగా ఉన్నారని దిగులుపడకండి. లండన్ కేంబ్రిడ్జ్ శాస్త్రవేత్తలు 'న్యూబెలూన్–92' అనే పేరుతో ఒక బెలూన్ తయారుచేసి లావుపాటి వ్యక్తి ఉదరంలో 5 నెలలు ఉండేట్లు అమరుస్తారు. ఇది ఫుట్‌బాల్‌లా ఉబ్బి ఆ మనిషి కడుపు నిండినట్లు అన్పించేలా చేస్తుంది. దానితో అతనికి ఆకలి తక్కువై తిండి తగ్గించి సన్నబడ్తాడు. వెస్ట్ మిడిల్ హాస్పిటల్ డాక్టరు ఇయాన్ వెంకెలిన్ బెయడ్ ఇప్పటి దాకా 360రోగుల స్థూలకాయాన్ని నివారించగల్గాడు ట.

—అచ్యుతుని రాజ్యశ్రీ

"పోశమ్మకు బోనాలు సేస్తె అందరం కలిసి ఒక్కపాలె ఎంత సంబురంగ సేసెటోళ్లం— బత్కమ్మను ఎట్లకల్సి ఆడెటోళ్లం... దసర పండుగ ఒక్క దగ్గర ఎట్ల సేసుకునేది!... గియన్ని పేటల కులం మీటింగులు వెట్టి జనాన్ని లారీలల్ల తోల్కపోయిన కాన్నించి ఎట్లయిపాయె— కులానికోనాడు బోనాలు తీయబట్టేరి— కులంకోకాడ దసర జరుపవట్టేరి— జమ్మి పెట్టవట్టేరి—

మన వూరంత ఒక్క తల్లి పిల్లల్లెక్క ఒగలికి ఆపదస్తె ఒగలం ఎంత ఇదిగ వుండెటోళ్లం... ఎట్లయిపోతిమి!— ఆళ్ల తాళ్ల తెంప మనకేం గతి తెచ్చిరి! అది సేత్తం ఇది సేత్తం అని బుడుబుక్కల మాటలు సెప్పి— లారీలల్ల జనాన్ని కొంటబోయిరి... ఆళ్ల తలకాయలల్ల ఇషం కుక్కి పంపిరి— ఊళ్లె ఇడ్సిపెట్టేరి... ఇంగ మనం ఇసంపురుగుల్లెక్క బుస్సు బుస్సున ఒగర్ని సూత్తె ఒగరికి పడకుండ కొట్టుకోబట్టిమి..."

"గందుకే సెంద్రయ్య గిట్లయిందు— పరాయి మనిషిలెక్క సూత్తాందు— మన ఇంటి ముందటి నుంచె పోతాందుగాని కన్నెత్తి సూడదు— పన్నెత్తి మందలించదు..."

"కులానికి కులానికి లొల్లిలయ్యి— పేద్దోళ్లకు పెద్దోళ్లకు పడ్తలేదాయె— పదుపోళ్లకు పదుపోళ్లకు పడకుంటాయె— మనతోనే గాదు మన వాడల అయిలోని మల్లేసం, ఎంకటి ఎప్పట్లోని మునుపటిలెక్క మాట్లాడ్తలేదు సెంద్రయ్య-- మునుపటి లెక్క కూడివుంటలేదు —" అని సెప్పబట్టింది మా సెల్లె అన్నూరి—

"మందెలు కూడ ఒక్కదగ్గెర కట్టెటోళ్లం— దబ్బున ఎన్కముందైనా ఒగరి మందెకు ఒగరం నీళ్లు పోసెటోళ్లం... వార్లు బదలుకు తీసుకునెటోళ్లం..... గిప్పుడు గట్ల సేతులాడకుంట అయినయి— ఒగరి నీడంటె ఒగరికి పడకుంటయింది..." ఇశారంగా అన్నది సెల్లె—

"సూత్తాంటె... సూత్తాంటె మనవూరు ఏమైతదో అని బుగులు పట్టుకుంటాంది సెల్లె..."

"మన ఒక్క ఊరే కాదక్కా— సుట్టుపక్కల వూళ్లన్నీ గిట్లనే అట్టుడికినట్లు వుడుకుతానయి— ఒగ కులమోళ్లు ఇంకో కులమోళ్లమీనికి గుంపుకట్టి పోతాండ్లు... దొమ్మి దొమ్మి అయితాంది..."

"ప్యాదోళ్లం... మనమంతా ఒక్కటి అవే గ్యానం ఈళ్లకు ఎప్పుడొత్తాదోగదా!"

"జనం గొర్రెమందల్లెక్కగా సెకుని నాయకుల మీటింగులకు పోకుంట మేమంతా ఒక్కటే అని దైర్నంగా నిలబడ్తెనే గీ వూళ్లు బాగుపడ్తయి— గీ దేశం బాగుపడ్తది—" అన్నది మా సెల్లె— దాని బుద్ధి శాన పెద్దది— సదువుకుంటె పెద్ద కలేకుటరయ్యేది—

* * *

నడిరాత్తిరి దాటింది—

నిద్ర రాక అటిటు మెసుల్తాన— 'గా వెంకటాద్రి కుంటెరకాదు' మా సెల్లె మాటలు

**యాదికస్తావయి... 'పాము అపోంటోడు—**

ఎర్ర తేలపోంటోడు—

ఈడి మాటలు ఆడ, ఆడి మాటలు ఈడ సెప్పే నారదముని అపోంటోడు—

నారదుడు గట్ల సేసినా మంచికే సేసిందుగాని గీ ఎంకటాద్రి ఇసప్పురుగు—

గాయినె రాకపోతే వాగొడ్డుకాడ కల్సినప్పుడు సెంద్రయ్య ఏమనెటోడో—

'సూరమ్మా— బాగున్నవా' అనునో—

'పొలంకాడికి పోయివత్తానవా సూరమ్మా?' అనునో—

'మీ అయ్యకు సద్దిపట్టుకపోయినవా?' అనునో—

లేకుంటే నేనే మాట్లాడ్తును గావన్ను—

''ఏంది సెంద్రయ్యా మా ఇంటికి వొత్తలేవు?'' అందునో—

''బాగున్నావా సెంద్రయ్యా?'' అందునో...

ఎవలం ఏమనక మునుపే గా కట్లపాము ఎంకటాద్రి వొచ్చె—


ఒగనాడు సెంద్రయ్య ఇంట్ల లొల్లి అయిందట—

మా కులపోళ్లు ఎవలో ఆళ్ల గడ్డివాము కాలబెట్టిండ్లట—

''గీ సెంద్రుగాడు గా కులపోల్ల ఇండ్లకు పోతడు...'' అని ఎంకటాద్రి సెప్పిండట—

సెంద్రయ్య అయ్య అగ్గిమీద గుగ్గిలమై సెంద్రయ్యను కొట్టబోయిండట— తల్లి అడ్డంబోయి ఆపిందట—

''వొద్దుబిడ్డా... గా కులపోల్ల సోపతి నీకు వొద్దురా—'' అని గదుమ పట్టుకొని బతిమిలాడిందట— గప్పుడు నేను మా పెద్దమ్మతానికి బట్టుపెల్లికిపోయిన— సెంద్రయ్య



ఏమనుకున్నాడో ఏమో— గానాటికాంచే మా ఇంటికి వొచ్చుడు బందు సేసిండట—
మాతోవి మాట్లాడుడు బందుసేసిండట— మా అమ్సారి సెప్పింది—

నేను అనుకుంటనే వున్న—
ఏదో వున్నది గిండ్ల మర్మం అని—
లేకపోతె సెంద్రయ్య గిట్లెందుకైతడు!
''ఇంక నిద్రబోలే అక్కా!''
మా సెల్లె అమ్సారికి మేలుకచ్చింది—
''ఊ... పోతాన్నే'' అన్న— నిండ ముసుగుపెట్టి పడుకున్న—
మొసమర్లలే—
మొగంమీది దుప్పటి తీసిన—
వల్లంగ దూలం అగుపించింది— వాసాలు అగుపించినై...
సెంద్రయ్య మొకము కవిపించింది...
సెంద్రయ్య దూరం అయిందు అమకోలేకపోయిన—
ఒక్కొక్కటి సిన్ననాటి ముచ్చట్లన్నీ సెర్ల తడల్లెక్క యాదికి రాబట్టినయి—
ఇంగ నిద్రెట్ల పడ్తది—
కోడి కూసే జాముదాక బొర్తనే వున్న—

* * *

తెల్లారే మా సుట్టపాయినె ఒగాయిన వొచ్చిందు—
నాకు సంబందం తెచ్చిందు—
మా అయ్య, అవ్వ గాయినెకు ఎంతో మర్యాద సేసిండ్లు—
మా అయ్య కల్లు తెచ్చిందు—
మా అవ్వ సాపలకూరండింది...
తాగుకుంట... తినుకుంట... మాట్లాడుకోబట్టిండ్లు—
బంగారం అసోంటి సంబందం అంటాందు మా సుట్టపాయినె—
బిందె తోముతాన—
కండ్లకు సీకటచ్చింది...
గాసుట్టపాయినె మీన కోపమొచ్చింది—
గా సంబందం మీన కోపమొచ్చింది... గట్లెందుకైతాంది??
గప్పుడు నాకు నేనే బైటపడిన...
నాకు మనసుల సెంద్రయ్యను సేసుకోవాలని వున్నదని తెల్సుకున్న—
ఊపిరాడలే—

ఉక్కిరిబిక్కిరయిన—
గందుకే సుట్టపాయిన దిక్కు సురసుర సూసిన...
సంబంధం మాట ఇనలేక సెవులు మూసుకున్న...
నేను అనుకున్నది అయ్యేదో కాదో నాకు తెల్వది—
కాని గుండెల బలంగ నాటుకపోయింది...
గీ కులాలను మేం కలిపేస్తం—
గీ వూరును మేం ఒకటి సేస్తం అనిపించి నన్ను నేనే ఇస్త్రంగ సూసుకున్న అద్దంల—
గోడ అద్దంల నా మొకం నాకే కొత్తంగ అగుపించింది—
నాకు తెల్వని... నాకెర్కలేని శకితి నాలోపల అగుపించింది...
సేసుకుంటె సెంద్రయ్యనే సేసుకుంట—
కులం కులం అని కొట్లాడుకునేటోళ్లకు కండ్లు తెరిపిస్తం—
మా లెక్కనె మరికొంతమంది సేసుకుంటరు—
ఆళ్లను సూసి ఇంకొందరు...
గప్పుడు మా వూరంతా ఒక్క కుటుంబం అయితది—
గీ కులాల కుమ్ములాటలు పోతయి... అందరం సేయి సేయి కలిపి పొలాలు పండిస్తం... పని పాటలు సేస్తం... గదే గీ కొట్లాటలకు ఇరుగుదు—
"సూరమ్మా... ఏం జేత్తానవే!"
అవ్వ పిల్సుడు ఇని వులికిపడిన... బుగులు పళ్లే!
దైర్నం సెడలే—



## కాపురం!

ఊరునుండి వస్తూనే గుమ్మంలో కాలు పెట్టిన కూతురు తండ్రితో బాధగా అంది "నేనింక ఆయనతో కాపురం చెయ్యలేను నాన్నా... ఈ పెళ్ళిచేసి మీరు నా గొంతు కోశారు!... ఇంతకీ అమ్మ ఏది?"
"మీ అమ్మ కూడా ఇలాంటి మాటలు చెప్పడానికే వాళ్ళ నాన్న దగ్గరికి వెళ్ళింది తల్లీ...!"
"...!?!"

—పి.సరోజ (చీరాల)

“గీ పంబందాలు సూడకుండ్లి” అనేటంత దైర్నం వొచ్చింది.

మా అవ్వ పంబందం ముచ్చటతీయలే—

సుట్టపాయినె ఇకపోతడట. సుట్టకు విప్పుగల్ల ఎయ్యమన్నది—

ఏసిన—

సుట్టపాయినె సుట్ట తాగిందుగాని పోలే—

జెర ఇట్ల వొరుగుత అని మల్క మంచంల కూసున్నడు—

మా అవ్వ దుప్పటి తెచ్చి ఇచ్చింది—

సుట్టపాయినె పడుకున్నడు—

మా అయ్యగూడ నడుం వాల్చిండు— గప్పుడు మా అవ్వ—
“పేట పంబందమే...” అని పంబురంగ నా దిక్కు సూసింది—
నేనేం పంబురపల్లె— పంకలు కొట్టలె—
మా సెల్లె అమ్మోరి గూడ నా అదురుట్టాన్ని మెచ్చుకోబట్టింది—
నాకు పెయ్యిమీద తేళ్ల జెర్రులు పారబట్టినయి...
పేట సంబురమేంలేదు నాకు— ఊరికేందో సేయాలనిపడ్డది—
నాలుగూళ్లకు గీమాట పాకాలే— పదుపోళ్లంత మా బాట వద్యాలె అని పడ్డది నాకు—

నేను సదువుకున్నదాన్ని కాకపోవచ్చు—

గొప్పింట్ల పుట్టిన దాన్ని కాకపోవచ్చు—

ఊరికి మేలు సెయ్యడానికి గయన్నీ లెక్క కాదు—

సూదుండ్లి.... ఎంత పనిజేసి మాయిన్త! అన్నదమ్ముల్లెక్క కూడి వుండెటోళ్లు గావాళ్ల మాటలిని కుమ్ములాదుకుంటరా!... గా ఇసానికి ఇరుగుడు మాతాన వున్నది— అనుకున్న—

మా సెల్లె వూళ్లెల్లయితావయో సెప్పిన కాన్నించి... కులం మీటింగులు బెట్టి జనాన్ని ఇరిసిరిగదా... ఇసం కూరిరి గదా... అని ఊరికి సెదలు పెట్టిరి గదా... సెగలు పుట్టించిరి గదా అని రందిపడ్డ— గా సెదలు సెరిపేసి... గా పెగలు ఆర్పేసే సేతులు మాయే అని తెల్పుకున్న—

ఆ గడియ రావి నా పంగతి సెబుత...

అని నేను అనుకుంటనే వున్న గా సుట్టపాయినె రొండు రోజుల్లనే పిల్లగాన్ని, ఆల్ల అయ్యను, అవ్వను ఎంటబెట్టుకొని పెండ్లి సూపులకు రానే వచ్చిండు—

మా అవ్వ, అయ్య ఆల్లకు మర్యాదలు సేసి అరుగుమీద కూసోబెట్టిండ్లు—

మా అయ్య తడబడుతాండు—

మా అవ్వకు కాళ్లు సేతులు ఆడ్తలేవు— పేట సంబందమాయె! సంబురపడ్తాంది.

గా పెండ్లి సూపులు ఎట్ల ఆవ? అనుకుంటాన— మా సెల్లె అమ్మోరికి సెప్తనని

వొటిదాంక వొచ్చింది— కాని పెప్పలే—

ఎదల గామాట తన్నుకొని తన్నుకొని పెయ్యి సలసల కాగబట్టింది—

జెరం జెరంగున్నది—

నేననుకున్నది పెప్తె.... మా వూల్లె గామాట పిడుగు పడ్డట్టు అయితది—

సాతాని పాపయ్య బిడ్డ కాపు ఈరన్ని ఎట్ల సేసుకున్నది?

ఆళ్లంటె పేటకు పారిపోయిరి-- ఆడ గుళ్లె పెండ్లి సేసుకునిరి

నేను గట్ల సేసుకోను—

నడివూల్లె నలుగురి ముందర లగ్గమాడ్త— మా లగ్గం నలుగురికి బాట సూయించాలె...

గది వా పంతం--

కుమ్మరివాములెక్క అగ్గి నా కడుపుల మండుతాంది—

గీ పెండ్లి సూపులెట్ల తప్పించుకోను అనుకోబట్టిన—

పెండ్లి సూపులు ఆగుతె బాగుండు—

కాని ఆగలే—

జెప్పున నన్ను తయారు చేయమని మా సెల్లె అన్నోరికి సెప్పింది మా అవ్వ—

నెత్తిగోర్ల కొట్టి మా సెల్లె నాకు తలకు బోసింది—

నిన్నటి్నంచే మా అయ్య 'ఆళ్లు' వొత్తరని సెబుతుండె—

నేను పట్టించుకోలే—

వొచ్చేటాలకు సూడొచ్చులే అనుకున్న— రానే వచ్చిండ్లు—

పొద్దుగాల్నే దిగిండ్లు—

ఇండ్ల ఆళ్లదేం తప్పు— మనకు ఇట్టంగాకపోతే మనం సెప్పుకోవాలె

## డాన్స్... డాన్స్!



పాశ్చాత్య దేశాల్లో ప్రదర్శించే బాలే నృత్యం ప్రధానంగా నృత్యం, సంగీతం, చిత్రకళ, నాటకం వీటి సమ్మేళనం ఫ్రాన్స్‌లో తొలిసారి 14వ లూయీ కాలంలో బాలే డాన్సు బాగా వికసించింది. తొలుత ప్రాచీన గ్రీసు, రోమ్‌లలో పుట్టి ఇటలీలో మెట్టింది.

—అమ్యతుని రాజ్యశ్రీ

సెంద్రయ్య మీాన గింతమరులు వడ్డనని పెండ్లి సూపు లనేదాంక నాకు తెల్వలే—
మా సెల్లె అన్సూరి నా తలార బెట్టింది. సాంబ్రాని పొగేసింది—
మా అవ్వ సందుగలనుంచి పట్టు పీరె తీసిచ్చింది. గది మా అవ్వది. రయిక పట్టలే— ఏరే రయికేసుకున్న— గిదంత ఒట్టి ఒట్టి పెండ్లి సూపు అనిపిస్తాందినాకు— నేను సెంద్రయ్యనే సేసుకుంట— గీ పెండ్లిసూపులు ఆపుండ్లి... ఆపుండ్లి అందాం అనుకుంటాన— కాని అన్లే—
ఇంకా దైర్నం గావాలె—
అప్పుడే ఏగిరమేంది!...
మా సెల్లె అన్సూరి నా తల దువ్వింది—
జెడేసింది—
గన్నేరు పూలు తెచ్చి పెట్టింది—
మా సెల్లె నా మొహం సూడలే—
గట్లున్నవేందె అక్కా' అని అడగలే—
అవ్వ సెప్పినట్లు అది నన్ను తయారు సేయబట్టింది—
నాకు ఇంటెనక్క దర్వాజ తెర్సుకొని పెరట్లబడి వుర్కాలని వున్నది—
సెల్కలల్లవడి వుర్కాలని వున్నది.
సెంద్రయ్య కాదంటె వూళ్లెకెల్లి ఎల్లిపోవాలని వున్నది—
సెర్లనో... బాయిల్నో కల్వాలని వున్నది.
పెద్దింటి రంగయ్య దొర బిడ్డలెక్క రాయ్యిబండమీాన్నుంచి బోడబాయిల దూకుత—
మా అవ్వ ఏడ్సి ఊకుంటది—
మా సెలె ఏడ్సి ఏడ్సి ఊకుంటది...
సెంద్రయ్య ఒప్పుకున్నాడా... దైర్నంగా గుడిసేసుకొని వుంటం...
"ఆళ్ల రమ్మంటాండ్లు..."
మా సెల్లె అన్సూరి వొచ్చి సెప్పింది.
నా గుండెల రాయిపడింది.
కాళ్ల సేతులు వొణుకబట్టినై....
గుండె దడదడ అంటాంది.
అరికాళ్లల్ల అరిసేతులల్ల సెమటలు పోసనయి—
ఇక మా అయ్యతోటి నేను సెంద్రయ్యనే సేసుకుంట అని సెప్త... సెప్త...
సెప్తె మా అయ్యేంజేస్తడు... సూరుకున్న ఈలపీట తీస్తడు—
మీాదిమీాదికొస్తడు—



అవ్వ లబలబ నెత్తినోరు కొట్టుకుంటది. సెల్లె అయ్యకు అడ్డం వొస్తది... సెల్లెను దూరంగా నూకేస్తడు... నా జెడకుచ్చె పట్టుకుంటడు అయ్య—

"ఏందె మళ్లోపారిగా మాట అను—" అని అయ్య కరకర నా మెడకోసెటట్టు సూస్తడు—

వొచ్చినోళ్ల ముందట లొల్లి ఎందుకు– అటెంక సేసుకోవంటె అయ్యేం జేసినా సరే అనుకున్న–

మా సెల్లె అమ్మారితోని అరుగుమీదికి పోయిన–

బొమ్మలెక్క నిల్సున్న–

నాలకు మొగమేసిన–

తలెత్తాలని "గిట్ల సూడు బిడ్డా" అన్నడు అయ్య.

నేను సూడలే–

"గాపిల్ల ఎవలు?"

మా సెల్లె అమ్మారిని అడిగిండ్లు–

"మా సిన్న కోడలుగాదూ–" అని సెప్పింది మా సుట్టపాయినె–

"గట్లనా– గీ పిల్లే పెద్దంగ కన్పడుతాంది..."

"ఆ... మా బావలెక్క ఎత్తుగుంటది..." అని సెప్పింది సుట్టపాయినె–

"గీ పిల్లకు సంబందం కుదిరిందా?"

"ఇంకలే– ముందుగాల అక్కకు కాంది సెల్లెకెట్ల సంబందం సూస్తం?" మా సుట్టపాయినె అడిగింది.

గా మాటలు ఈసెవినపడి ఆ సెవుల్నుంచి పోతానయి–

నేను పట్టించుకోలే–

ఎట్లయినా సేసుకునేదాన్ని కాను... గయన్నీ ఇన్లే–

ముండ్లమీన నిల్సున్నట్టు నిల్సున్న

మా సెల్లె దిక్కు మొగ్గు సూపుతాండె నా కొళ్లు మండలే– నాకు తలదీసినట్టు కాలే– నా కండ్లల్ల ఎర్రజీరలు రాలే–

అకిట్ల గున్నగున్న వురికే కోడి పెట్టను... పిల్లల్ని సూస్తాన–

గింజో, పురుగో ముక్కుకు అందంగనే 'కొక్కొక్కొ' అంటాంది పెట్ట.

పిల్లలు బిలబిల వుర్కొచ్చినయి–

తల్లి సూయించినదానను పోట్లాడి పోట్లాడి తింటానయి–

ఏన్నుంచి సూసిందో గందుపిల్లి– మెల్లంగచ్చింది...

పెట్ట గది సూసి రెక్క లిప్పి దానిమీద ఎగబడ్డది.

గందుపిల్లి దెబ్బకు తోకముడిసింది... ఇక ఆదుంటెనా!

కోడిపిల్లలన్ని తల్లి రెక్కలకిందికి సేరినయి–

గా పెట్ట దైర్యాన్ని సూసి బీరిపోయిన–

ఎవలి మాటలు ఇక ఇన్లే–

మా అమ్మారి– "పా అక్కా" అని లోపలికి తీస్కపోయింది.

"సూసినవా— బాగున్నదు— మనూరోళ్లేనట— పేటల నౌకరట..." మా అన్నారి లొడలొడ సెప్పబట్టింది.

మోకాళ్లమీన గదుమ ఆన్చి కూసున్న. గది సెప్పేది ఇన్లే—

తలుపులు, గోడలు ఇన్నయి—

సెప్పి సెప్పి అది సెంబెదు నీళ్ల తాగి అయ్య పిలుత్తాందు అని అరుగుమీనికి పోయింది.

నేను సాయెబాను అర్రల ఒంటరుగున్న—

జెరసేపటికి మా అవ్వ వొచ్చింది. సంబరంగ మెటికలు ఇర్సి పోయింది—

మా అవ్వను సూస్తె నాకు జాలి అనిపించింది.

నేను సెప్పేది సెప్తె ఎంత కుమిలి కుమిలి ఏడుస్తదో!....

నేను గుండె రాయి సేసుకున్న—

మనసుల ఒక్కటే రూడి సేసుకున్న—

సేసుకుంటె సెంద్రయ్యను సేసుకుంట... లేకుంటె పాణం తీసుకుంట—

మా పెళ్లితోని గీ కులం లొల్లులు పోవాలె...


అందరం ఒక్కటి గావాలె—

మన్సులెక్క బత్కాలె—

ఒగరికి ఆపదస్తే ఒగరు ఆదుకోవాలె—

గీ కొట్లాటలు... గీ బొబ్బలు పోవాలె—

పేదోళ్లం పేదోళ్లం గిట్ల కొట్టుకుంటాంటె ఇగ పేదరికమెట్ల పోతది?



సాపేసుకోని వాలుగు కాలాలు వుండి జనాన్ని పీల్చుక పీల్చుక తింటది—
నేను అనబోయేది ఏందో నాకు తెలుస్తాంది—
నేను సేయబోయేది ఏందో నాకు కనబడుతాంది...
నేనేందో నాకు ఎర్కయింది—
నా బాటేందో మెరిసింది.
మా అయ్య తిడ్తడు, కొడ్తడు అని బయ్యం లేదు— గందుకు బెదురుతలేను—
మా అవ్వ పచ్చిలెక్క తల్లడిల్లుతదని సూస్తలేను—
రేపు మా సెల్లె గతేం కావాలె అన్న ఇశారం లేదు—
అది గూడ గీబాటే తొక్కుతది—

మేం అంతగా బాట తొక్కుతెనే ఊరు బాగయితది— ఊళ్లు బాగయితయి— పేటలు గూడ బాగయితయి— కులాల కొట్లాటలు పోతయి— ఇసం పుచ్చుకొని సచ్చుడు— ఉరి పెట్టుకొని సచ్చుడు— బాయిలళ్ల దూకుడు ఆగుతాయి...

మేం అంత ఒక్క తల్లి పిల్లల్లెక్క కలిసుంటం... ఒక్క తాటిమీన నడుస్తం— ఒక్క సంగెంల వుండి పొలాలు బాగు సేస్తం— పంటల రాసులు పోస్తం... ఇండ్లకు నవ్వులు తెస్తం! బంగారి పూవులు పూయిస్తం...!

"అక్కా ఆళ్లు పోతాన్లే"
మా సెల్లె అన్సూరి లోపలికి వొచ్చి సెప్పింది—
"ఉ" అన్న—
పోనియ్యి నాకేంది అన్నట్లు సూసిన—
మళ్లా మోకాలు మీన గదువ ఆనించి ఆలోశన సేయబట్టిన.

"ఆయనకు నువ్వు నచ్చినవట... ఆయినె పేరు యాదయ్యట..." మా అన్సూరి సెప్పుకపోతాంది.

నేను ఇంటాన్నా ఇంటలేనా అని గది పట్టించుకోలే—

"గాయినె శాన మంచోనిలెక్క వున్నడే— వొరకట్నం మీ అయిశతెంబడి ఇయ్యిండ్లే అన్నడు— వాళ్ల అవ్వ అయ్య కిక్కురుమన్లే— ఇయ్యకున్నా సరే— నాకు గసోంటియి ఇష్టంలేదు అన్నడే!!" అబ్బురమైంది మా సెల్లె అన్సూరికి— కాని వాళ్ల అవ్వ మా అయ్యతోటి సాటుగ కట్నం మాట్లాడిందని దానికి తెల్వది— "గీ కాలంల గసోంటోళ్లు వుంటారక్కా? నీ అదురుట్టం మంచిగుండి గీ సంబందం వొచ్చిందే..." అన్నది మా సెల్లె...

నేను మాట్లాడలే—
నా అదురుట్టం గిది కాదే—

నా అదురుట్టం నాతోని మాట్లాడ్తలేదే!

నా అదురుట్టం నన్ను మరిసిపోయిందే!...

నా అదురుట్టం నన్ను ఏలుకుంటడో... బాయి పాలు సేస్తడో... సెల్లే... అనుకున్నా—

గారాతిరి మా అమ్మోరి నేను సాయబాను అర్రల నులుక మంచం ఏసుకొని పదుకున్నం.

మా అవ్వ అయ్య అరుగుమీన పన్నరు.

“అక్కా”

మా అమ్మోరి పిలిస్తే నేను సప్పుడు జేయలే.

“ఏందక్కా... బువ్వ తినకపోతివి. మంచినీళ్లు కూడా ముట్టకపోతివి. గిట్ల పిల్లివట్టిన కోడి లెక్క వున్నవేందె” అని అడిగింది.

నేను సప్పుడు జేయలే.

అది సూసి సూసి...

“గీ సంబంధం నీకు నచ్చలేదా?” అని అడిగింది.


అప్పటికీ నేను సప్పుడు జేయలే.

వాలిసంతసేపు గా సంబంధం ఎంత మంచిదో పోది సెప్పి సెప్పి...

“సప్పుడు సేయవేందె అక్కా?” అని నా మొహం తన దిక్కు తిప్పుకున్నది.

నా సెంపల మీనికి జారిన కన్నీళ్లను సూసిందేమో...

“ఏడుస్తానవా అక్కా ఏందే” అని గదువవట్టుకుని గుబులు గుబులుగా అడిగింది.



## సిగ్గు!

ఆఫీసు బయటున్న బిచ్చగాడితో కోపంగా అన్నాడు మేనేజర్ “దున్నపోతులా వున్నావ్... అడుక్కు తినడానికి సిగ్గేయడం లేదూ?”

“లంచాలు అడుక్కు తినే మీకు లేని సిగ్గు నాకెందుకు సార్!”

“...!?!”

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

నేను వల్లవల్ల ఏడ్సిన.
మా అమ్మోరి ఇగ సప్పుడు జేయలే.
జెర సేయింవంక
''అయితె..గా సెంద్రయ్యను సేసుకుంటవా'' అని అడిగింది.
నేను తెల్లబోయిన
సెప్పకుండానె అది తెల్సుకున్నది.
అది నా సెల్లెకాదు అక్క దాని బుద్దిగ్యానం పెద్దది.
''సెప్పక్క అంతేనా''
అది వూకునే గటంకాదు.
తలూపిన.
అది ఆలోశన సేసి సేసి...
''గిసొంటి కలలు కనకక్కా... జెర కండ్లు తెర్సి లోకాన్ని సూడు'' అని మా సెల్లె అమ్మోరి నాకు బోదన్లు బోయపట్టింది. మన్సు మల్లించే మాటలు సెప్పవట్టింది.
''పేటలల్ల... పట్నాలల్ల ఏమోగానీ మన వూళ్లె గిసొంటి పెల్లి అయితదా? ఆళ్ళదో కులమాయె... మనదో కులమాయె...!
గా సెంద్రయ్య ఎట్ల సేసుకుంటడక్కా?!'' గదెట్లయితదే?
మునుపటి లెక్క మన వూరున్నా ఏదో మన కులంల్నించి నిన్ను ఎలేసి వూకుందరు.
ఇప్పుడు గా రాజకీయపోళ్లు తమ పబ్బం కోసురం కులానికో మీటింగు పెట్టిన కాన్నించి గీ కులం పట్టింపులు ఇంకింత పెరిగెగదా. కులంకో కుంపటి పెట్టుకునిరిగదా ఆళ్ళ మొల్లాళ్ల తెంప... మన దాంట్లె మనకె.. పేదోళ్ళకు పేదోళ్లకే పడకుంట జేసిరి గదా... గా సెంద్రయ్య తోని నీకు పెండ్లెట్ల అయితదే అక్కా!''
''కాకుంటే సెరువంత దూర? బాయెంత దూరం పెల్లే'' అన్న...
మా సెల్లె అమ్మోరి నా మొగంలకు కోపంగా సూపింది.?
''గసొంటి పిరికిమాటలు అనకక్కా... గాయినె నీతోని మాట్ల మాట్లాడడు. నీ దిక్కు సూడనన్న సూడడు... నిన్ను సేసుకుంటడని ఎట్ల కలలు గంటానవే''
మా సెల్లె అమ్మోరి నన్ను నిలదీసి అడిగింది.
నేను సప్పుడు జేయలే.,
''గాయినె నీ కండ్లముందె ఇంకొగలను సేసుకుంటడు. గప్పుడేం జేస్తవు?'' అని అడిగింది మా సెల్లె.
''గప్పుడు గూడ నా బతుకు బాయి పాలో... సెరువుపాలో పెల్లే...'' అన్న.
మా అమ్మోరి సురసుర సూపింది.
''నీకు పిచ్చివట్టివాదె?'' అని అడిగింది.

గంత ఏడ్పులగూడ నవ్విన

"అవును సెల్లె నాకు పిచ్చి పట్టిందే" అన్న.

"లేకుంటె ఏందె గా యనకు నీ మీన మన్సున్నదో లేదో తెల్సుకోవు. మీ పెండిల అయితదా లేదా అని తెల్సుకోకుంటనే గాయనంటె మన్సు పడ్తవా?"

"గయున్ని తెల్సుకోని పడ్తె గది మనపెల్ల అయితది సెల్లే?"

మా అన్నారి జెర సేపటిదాకా సప్పుడు జేయలె.

గామాటే నెమరేసుకున్నది కావచ్చు.

"దబ్బున్న సెంద్రయ్య మీదో కులం.. మాదో కులం మనల ఊళ్లె బత్కనిస్తరా మీ అయ్య తిడ్తడు. కొడ్తడు... నన్ను మరిసిపో అంటే...?" అని అడిగింది అన్నారి.

"అట్లనడు"

దబ్బున అంటె?"

అంటె సెప్పిన గది సెల్లే. నీకు ఇగ అక్క లేదనుకో..." అన్న

"గపోంటి మాటలే అనకంటావ. గాయినె నువ్వంటే నాకు మనసులేదు నీ దారి నీది నా దారి నాది అంటె బాయిల సెర్ల ఎందుకు దూకుతావు. గాయినె లెక్కనె నువ్వు బత్కాలె గాయిన లెక్క నువ్వుగూడ అవ్వ అయ్య తెచ్చిన సంబంధం సేసుకోవాలె..."

"నావల్ల కాదు సెల్లే. నన్ను గొ్ర గొ్ర గుంజకపోయినా పోబు మీనికి పోనే ఏరే సంబంధం సేసుకోనే" అన్న

మా అన్నారి నన్నో సిన్నపోరిని సూసినట్లు సూసింది.

"మన ఊళ్లల్ల జరిగే కులం కొట్లాటలు సూసుకుంట గా సెంద్రయ్యను

## కృషి!



ఆ అబ్బాయి తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. తల్లి జీవితం గడపటానికి అష్టకష్టాలు పడటం చూస్తూనే ఉండేవాడు. సవతి తండ్రి బాగా తాగివచ్చి తల్లిని చితకబాదటం చూసి ఆ బాలుడు కన్నీరు కార్చేవాడు. ఒక్కోసారి ఆ తండ్రిని ఎదిరించేవాడు. తల్లంటే మరీ ప్రేమ పెరిగింది ఆ పిల్లాడికి అష్టకష్టాలుపడ్డ ఆ బాలుడే నేటి అమెరికన్ ప్రెసిడెంట్ బిల్ రోజర్ క్లింటన్.

—అమృతుని రాజ్యశ్రీ

సేసుకుంటనని కలలెట్ల కంటావవే అక్కా. నీకు బుద్దెట్లా లేకపోయిందో నీకు గ్యానమెట్లా లేకపోయిందే.. గాయినె ఊ... అంటే సాతాని పాపయ్య బిడ్డ లెక్క లేసిపోతవా? అవ్వకు వురి తెస్తవా? అయ్యకు ఉరి తెస్తవా?''

మా సెల్లె అన్సూరి నన్ను గదుమాయించింది.

''ఎవ్వలకూ ఊరి తేను. గాసాతాని పాపయ్య వురి వోసుకున్నడా? గాయినె పెళ్లం వురి వోసుకున్నదా? పేటకు బోయి అల్లున్ని బిడ్డను సూసి వొస్తలేరా.. మనువన్ని మనువరాల్ని ముద్దాడి వొస్తలేరా... గీ బుద్ధి గా వాడెటువోయిందో ఆళ్ళకు?''

మా సెల్లె అన్సూరిసప్పుడు జేయలే

''నా మాటినే అక్కా. గిసోంటి కోరికలు పెట్టుకోకు. ముద్దుగ ఇయ్యాల వొచ్చిన సంబంధం సేసుకో. గాయినె శాన మంచోని లెక్క వున్నడే... నీ మనసు కట్టపెట్టడు.. నిన్ను పువ్వుల పెట్టి సూసుకుంటడు''

సాలీయె.. సిన్నదానివని వూకుంటాంటే నెత్తికెక్కి మాట్లడ్తానవు. నా సెల్లెవు నా పాణానివి... నా మన్సు అర్థం చేసుకుంటవు. నాకు సాద్దారిస్తవు.. అనుకుంటె నన్నే గదుమాయించబడ్తిని. నాకెవలు లేరు ఈ లోకంల.. నా దిక్కెవలు మాట్లాడరు. సేసుకుంటె సెంద్రయ్యను సేసుకుంట. లేకుంటె సస్తతీయి.. నీకేంది' ఏడ్పు మొగం పెట్టి అన్న.

''సరె... వూకో వూకో అవుతల అయ్యింటడు. అవ్వింట. నిన్నిప్పుడే సంపి బొంద పెడ్తరు. అయ్య గూడ మీటింగుకు పాయె గద... గాయినెకు కులం ముందుబిడ్డ గొప్పది కాదు.. దాని పాణం గొప్పది కాదు . నువ్వు సస్త సస్త అంటె ఈడెవ్వలు బెదిరేటోళ్ళు లేరు... నీకు నువ్వే బాగ ఆలోశన జేయి... బతికి సాదించేది గది గొప్ప... కాని సచ్చికాదు..'' అన్నది మా అన్సూరి.

''సెల్లె... సెల్లె..'' అని జెర సేపయినంక తేప్తె లేవలే. అది న్రిదవోయింది''

నాకు న్రిద పట్టలే..

మినుకు మినుకు దీపాన్ని సూసిన... గండ్ల రెపరెప కొట్టుకునే జోతిని సూసుకుంటవున్న ...

మా సెల్లె అన్సూరి దిక్కు సూసిన...

మంచి న్రిదల వున్నది.

అది సిన్నదైనా పెద్ద గ్యానంతోవి మాట్లాడింది.

దాని ముంగురులు సరిజేసిన.

దాని సెక్కిళ్లు ముద్దాడిన...


నా సెల్లె నన్ను కోప్పడిందని నేను సిన్నబోలే...

దాని మీన కోపం తెచ్చుకోలే...
దానికి మెడదాంక దుప్పటి కప్పిన...
ఎల్లకిల పండకోని ఆసాలను, దూలాన్ని సూసుకుంట ఆలోశన సేయబట్టిన...
ఆలోశన సేసేకొద్దీ నా మనసు మరింత గట్టి పడ్డది.

ఒగపారి సెంద్రయ్యను ఒంటరుగ కల్సుకోని మాట్లాడ్త...
సెంద్రయ్య మనసేందో తెల్సుకుంట...
అటెంక ఏం జేయాల్నో ఆలోశన సేసుకుంట...
'ఏం సాదించినా బతికి సాదించు సచ్చికాదు...' అన్న మా పెల్లె అమ్మారి మాటలు సెవుల్ల గింగురుమంటానయి...
గంతల కోడి కూసింది...

** ** ** **

పెండ్లి సూపులకు మా ఇంటికొచ్చినోళ్ల మా వూళ్లెనే వున్నరట...
ఆళ్లది తాతలవాడు మా ఊరేనట...
ఈడ ఆళ్లకో పాత ఇల్లు ఉన్నదట— దాన్ని బాగు సేయిస్తరట.
గాయిన పేరు యాదయ్యట!
రొండు మూడు మాట్ల మా ఇంటికి వచ్చిండు—
మా సెల్లె అమ్మారి మంచి నీళ్ల కొంటబోయి ఇచ్చింది.
మా అవ్వ మాట్లాడింది...



ఒగపారి మా అయ్య మాట్లాడిందు—
గాయినె పేటకు పోతాండట—
పెట్టిన లీబు అయిపోయిందట—
గప్పుడే మా అవ్వ, అయ్య గాయినెకు అల్లునికి పేసే మర్యాదలు సేయబట్టిరి...
వూకోని లాబం లేదు—
ఇగ సంగతి బైటపడే గడియ వచ్చింది అనుకున్న—
మా సెల్లె అమ్మోరికి తెల్వనే తెలిసె—
ఇగమా అవ్వకు సెప్పాలె అనుకున్న.
కాని సెప్పలే—
సెంద్రయ్య మనసేందో ఎర్కలేకుంట ఏం సెప్పమా అవ్వకు—
ముందుగాల... సెంద్రయ్య ఏమన్నా ఇని బరాయించుకొనే తానికి గుండె దిటవు చేసుకున్న—
మా సిన్ననాటి ముచ్చట్లు ఒకటొకటి యాదికి రాబట్టినయి—
అడవిల దొంతెం కట్టెలకు పోయినప్పుడు నా కాలుకు ముల్లిరిగితే సెంద్రయ్య పిన్నీసుతోని తీసిందు — నెత్తురు పిండి తుడిసిందు—
పెద్దోళ్లం అయినంక గూడ మొన్న మొన్నటిదాంక దూరం కాలే—
కలిసి కూలి పనులకు పోయినం—
ఆళ్ల పొలంల నేను పనికి పోయిన — మా పొలంల పనులకు సెంద్రయ్య వొచ్చిందు.
దుక్కులకు నీళ్ల పెట్టినం — గొర్రు కొట్టినం — మండెలకు నీళ్ల పోసినం — ఇత్తునాలు అలికినం... నాట్లేసినం... కలుపు తీసినం... వరి కోసినం... కుప్పలు మోసినం... బంతులు కట్టినం... తూర్పారె బట్టినం... తాలు తీసి... గింజలు బండ్ల కెత్తినం... బండ్లు తోలినం...!
సెల్కలల్ల జొన్న గొయ్య బోయినం జల్ల గంపలు మోసినం... పల్లికాయ ఏరబోయినం... నువ్వు సేమ దున్న బోయినం...
పెండ తట్టలుమోసినం... పిదుకలుసేసినం—
ఉర్రె... ఉర్రె అనుకుంట పోటీలు పెట్టుకొని పనులు సేసినం—
మా ఇంట్ల సెంద్రయ్య బువ్వ తినలేదా?
నేను ఆల్లింట్ల తినలేదా!
గపోంటి సెంద్రయ్య ఎట్లయిపాయె!
కులం లొల్లులు వుట్టె ఏరు లెక్క వున్నోళ్లం పాయల్లెక్క అయితిమి...
"మారమ్మా..."



మా అయ్య పిలిపిండు—
ఉలికిపడి సూచిన.
అరుగు మీదికి పోయి—
“ఏందయ్యా?”? అని అడిగిన

"మావొచ్చిందు రాబిడ్డా — కాళ్లకు నీల్లియ్యి—" అన్నడు మా అయ్య—
సంబంధం తేచ్చిన సుట్టపాయినె మల్ల వొచ్చిందు— వరపకు మావ ఇతడు—
మా అమ్మారి లేదు—
అవ్వతోని దుకాన్లకు పోయింది
పెద్ద సెంబుతోని కాళ్ళకు నీళ్ళిచ్చిన గాయినె నవ్వుకుంట సెంబు తీసుకున్నాడు—
నేను నవ్వలే— నవ్వు మొకం పెట్టలే—
కాళ్ళు కదుక్కున్నడు—
అరుగుమీన మంచం వాల్చిన కూసున్నడు—
పక్కన కూసో అన్నాడు—
"కూసో బిడ్డ— మావేగాదు..."
అన్నడు మ అయ్య—
నేను కూసోలే
లోపలికి పోయి పొయ్యి వూదుకుంట పొయ్యి కాడ కూసున్న—
పొగ బగ్గ వూదిన—
గంత పొగచ్చిందిగావి...
గాయినె పోలే!?

అంతేల్లమె మా అవ్వ, అమ్మారి వొచ్చిండ్లు— మా పెల్లె అమ్మారి నన్ను ఓరగంట సూసింది
నేను పప్పుదుజేక మొహం దించుకున్న
గానాడు రాతిరి మాట్లాడిందే— మళ్ళ గాముచ్చట అమ్మారి తియ్యలే— నేను తియ్యలే
గా సుట్టపాయెనకు కొర మట్టల సాపలు తెచ్చి వొండించిందు మా అయ్య—?
పెద్ద కల్లు ముంత తెచ్చిందు—
మా అయ్య, అవ్వ, సుట్టపాయినె మాట్లాదుకుంటగా కల్లు తాగి, కూర తిన్నరు—
మా పెల్లె తాగది నేను తాగగా సుట్టపాయినెకు గంత గనం తాగించుదేంది! తినిపించుడేంది!!
గావాళ్ళు అనుకున్న సుంబంధం అయితదా!
కాదు.. కాదు... కాదు... అని నాకు తెలుసు—
ఆళ్ళకు తెల్వది...
నేను అప్పుడే సెప్పలేక పోతానా—
"ఏమన్నరు బావా?" అని సుట్టపాయినెను అడిగిందు మా అయ్య

"శాన సెప్పి సూసిన బావా— గంతకంటే దిగనన్నరు..." అన్నడు సుట్టపాయినె—
"ఇయ్యాల్రేపు గంతకంటే ఎక్కువ కట్నమే ఇస్తాండ్లు కాదు బావా' పేట సంబంధమాయె — పిల్లగాడు ఆపీసుల పీవనాయె.. గిసోంటి సంబంధం పోతే దొర్కది బావా!" అన్నాడు.

మా అయ్య తల పట్టుకొని కూసున్నడు— నీళ్ళు మింగవట్టిండు

తాగించిన కల్లేడబాయె!

తినిపించిన కూరేడబాయె!

గాసుట్టపాయినె ఆళ్ళ దిక్కె మాట్లాడబట్టిండు అనుకున్నడేవో మా అయ్య

"సంక లేబడ్తె కార్జెం కనవడ్తది... మా తాన ఏవున్నది. గంత కట్నం ఏన్నుంచి తేం అన్నా?" అన్నది మా అవ్వ దీనంగా.

"ఏన్నుంచి తేం? అంటె ఎట్ల? ఎట్లనో తేవాలె.." అన్నడు సుట్టపాయినె

"ఏంసేద్దు వన్నా..."

సేతులు నలుపుకోబట్టింది మా అవ్వ.


"గాయింత ఇయ్యకుంటే గంత మంచి సంబంధం దొర్కుతదా?... ఇంక ఎక్కువే అడిగెటోళ్ళు.. ఏదో నా మొగం జూసి గంతకు ఒప్పుకున్నరు. పిల్లగాడు గవర్నమెంటు ఆపీసుల పీవన్! ఏమునకున్నవు మరి!"

మా సుట్టపాయినెగా సంబంధం గొప్పలు సెప్పబట్టిండు—

ఎందుకు గాయినెను పట్టుకోని పాకులాడుతాండ్లు!

గా సంబంధం నేను సేసుకుంటనా!

మా అవ్వకెట్ల సెప్ప?



## లాయర్!

ముద్దాయిని యధాలావంగా ప్రశ్నించాడు జడ్జీ "నీ తరవున వాదించడానికి లాయర్‌ని ఎందుకు పెట్టుకోలేదు?'".

"నా దగ్గర డబ్బు తినేసి ఆవైపు వాదించిన ఆ దగుల్బాజీ లాయర్ నేను పెట్టుకున్న ప్లీడరే సార్..."

"...!?!"

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

మా అయ్యకెట్ల సెప్పు.

"బుగులేంది బావా— నువ్వేం పూటకు గతిలేనోడివా!... పొలం, ఇల్లు లేనోడివా!"

ఉన్న అరెకురం పొలానికి పెంకుటిల్లుకు సూటిపెడ్తాండు మా సుట్ట పాయినె!

"ఉన్నగా మడిసెక్క అమ్మి దీని పెండ్లి సేత్తే.. రొండో దానికేం ఇయ్య బావా?" అయ్య దీనంగా అన్నడు—

"అప్పటి సంగతి అప్పుడు సూసుకోవచ్చు— గిదైతే ముందుగాల దాటనీ..." అన్నడు మా సుట్టపాయినె—

మండే కొర్కాసుతోని గా సుట్టపాయినెకు వాతలు పెట్టి ఈడ్సించి ఎల్లగొట్టాలె అనుకున్న—

కాని.. మా అయ్య గాయెనెకు ఇంకింత కలుపోసిండు—

ఇంకో గిన్నెడు కూర తెమ్మన్నడు—

బగ్గతిన్నడు మా సుట్టపాయినె—

"మీరు వొద్దంటె సెప్పుండ్లి— గా పిలగానికి వొచ్చే పంబంధాలకేం తక్కువ లేదు... కో అంటె కోటి మంది తయారుగున్నరు— ఇంతకు రొండింతలు ఇస్తమని వతాండ్లు— ఏదో నా మొగం సూసి గింతకు ఒప్పుకున్నరు.. మీ పల్లను సేసుకుంటం అంటాండ్లు—"

గంత కల్లు తాగే— గంత గంత కూర మింగె— గాయిన్ని గొప్పలు సెప్పుకోడా!!

"అదిగాదు బావా... పిల్లగాడెట్లున్నడు నువ్వే సెప్పు? సుక్కల్ల సెంద్రుని లెక్క వున్నడా లేడా?" అని అడిగిండు మా సుట్టపాయినె—

"ఆ .." అన్నడు మా అయ్య—

"మాఅంటె గాకంతమీన గింతంత కాల్సిన మచ్చున్నది గంతే కదా.."

"ఆ.."

"తల్లేమన్న లావుదా? లాపిదా? కచ్చితం మనిషి"

"ఔ"

"ఒగరిని మాటనది. మాటంటె పడది.."

మా అవ్వ అయ్య తలూపుకుంట ఇంటాండ్లు...

"గవుర్నమెంటు ఆపీసుల పీవనంటె మాటలా! గసొంటి సంబందం ని బిడ్డకు తేవాల్నంటె మీరు ఎన్ని జన్మలెత్తాలె బావా!?...

ఔ..ఔ అన్నట్లు తలూపాడు మా అయ్య—

"మరింక గాయింత కట్నం ఇయ్యవా? ఇయ్యా లేపు రిచ్చ లొక్కొటోనికె అడుగుతాండ్లు గాదు బావా ఇరువై ముప్పై ఏలు!.. వాకు గిదొక్కటి సెప్పు... బిడ్డను పేటకిచ్చి సుకపడమంటావా... లేక వూల్లె మట్టి పిసుక్కోని బతికెటోనికిచ్చి బతుకుంత దాన్ని మట్టి

పిసుకమంటవా?'

మా అయ్య సప్పుడు జేయలే మా సుట్టపాయెవకు వుశారు వొచ్చింది—

గా సంబంధం గొప్పలు ఇంకా ఇంకా తవ్విపోయబట్టేండు—

"అయినా మన పిల్ల కొంచెం సాయె నలుపు... మొకం మీన కళ వుందనుకో.. సిన్న పిల్లయితే ఎర్రగున్నది ఆళ్ళకు ఇంక బాగా నచ్చింది. గా పిల్లకయితే ఒక ఎయ్యి తక్కువ సేసురు..."

'తూ'

గొర్రెల బ్యారమైపాయె గదా మా ఆడ బతుకు! అనుకున్న—

"పెద్ద పిల్లను సూడచ్చినోళ్ళకు సిన్న పిల్లనిస్తాం బావా? అయినా సిన్నదానికిప్పుడేం తొందర— ముందుగాల పెద్దది దాటలె గదా" అన్నడు మా అయ్య—

"నేను గామాటే అంటాన— లేకుంటె సిన్నదాన్నే ఆళ్ళకిద్దాం బావా అని వొత్తిడి సేయక పోదునా?'

మా అయ్యను పిలిసి...

పెల్లె పెళ్ళే ముందుగాల సెయ్యిండ్లి అయ్యా— నేనిప్పుడు సేసుకోను అనాలె... అనుకున్నా.


మా అమ్మారి కూడా గా సంబంధం నచ్చింది అనె గదా—

నాకోసురం నచ్చింది అన్నది— తన కోసురమైతే నచ్చుతదో లేదో!

అయినా నేను సెప్తె మా అయ్య ఇంటడా! అవ్వ ఇంటదా!!

గా సుట్టపాయివెను తెగ గీమాల్తాండ్లు.. కాళ్లా ఏళ్లా పడి బతిమాలుతాండ్లు...

## వాతావరణం!



అమెరికాకి చెందిన మెసాచు౨ెన్ విశ్వవిద్యాలయంవారు తూర్పు ఉత్తర గోళార్థలలో (భూగోళం) పరిశీలన చేసి, 1860 నుంచి వర్షపాతం లెక్కలు పరిశీలిస్తూ, గత రెండు దశాబ్దాలుగా అమెరికా, భారతదేశాన్ని వర్షపాతం తగ్గు ముఖం పట్టినట్లు రష్యా, తూర్పు అమెరికాల్లో వర్షపాతం వృద్ధి అయినట్లు కనుగొన్నారుట.

—అమృతుని రాజ్యశ్రీ

"ఎట్లైనా గా సంబంధం కాయం సేయి బావా—తల తాకటి పెట్టయినా సరే.. ఎట్లనో గా పైసలు సేస్త— మడిపెక్క అమ్ముత ఇల్లమ్ముత.. నా బిడ్డ కంటె ఎక్కువనా!" అన్నడు మా అయ్య కొసాకరికి—

గప్పుడు గాని మా సుట్టపాయినెకు తుర్తిగాలే!

అటెంట గాయినెకు ఉదుకుదుకు వరన్నం వొండి పెట్టింది మా అవ్వ—

మా పొలాన్ని మింగే సంబంధం తెచ్చిన సుట్టపాయినెను దేముని లెక్క సూడబట్టిండ్లు మా అవ్వ, అయ్య—

నేనేం రంది పడలే!

గా పొలం అమ్మనియ్యనని నాకుతెలుసు—

గా సంబంధం అర్కేసు సేసుకోనని నాకు తెలుసు—

గా సుట్టపాయినె రాతిరి వుండి పొద్దుగాల మళ్లోపారి వరి బువ్వ తిన్నంక ఇక పోతా అన్నడు—

గాయినె గదుమ పట్టుకొని కదుపుల తలపెట్టి మా అయ్య బతిమిలాడిండు—

గా సంబంధం కాయం సేయమన్నడు

నాకు మా అయ్య గట్ల సేయకుంట ఆపాలె అని వున్నది—

గా సంబంధం సేసుకోనని మా అవ్వతోని సెప్పాలని వున్నది

మెల్లగ మా పెల్లె అమ్మారితోని అన్న—

"ఎందుకు గాయినెను గంత బతిమాలుతాండు— నేను గా సంబందం సేసుకోనని అయ్యతో సెప్పరాదూ"

మా పెల్లె అమ్మారి నన్ను మురమర సూసింది—

"మయ్యో సెప్పుకో పో..." అని స్ర స్ర ఆణ్నుంచి ఎల్లిపోయింది.

మా సుట్టపాయినెకు మోదుగాకు సుట్ట ఇచ్చిండు అయ్య. గా సుట్టనిండ నల్ల పొగాకు కూరిండు—

సుట్ట మీనికి నిప్పు కొంటబోయి ఏసింది మా అమ్మారి—

గా నిప్పుతోని గాయినె మీసాలు కాల్పేయాలె అన్నంత కోపంగ వున్నది నాకు—

మా సుట్టపాయినె అదురుట్టం బాగుండి నాకు గంత ధైర్నం లేకపోయింది.

సుట్టపాయినె సుట్ట తాక్కుంట జెరసేపు ఇంకోపాలి గా సంబందం గొప్పలు తొవ్వి తొవ్వి సెప్ప బట్టిండు—

విన్న పొద్దుమీకిన సెప్పిందంత పాలనట్లుంది—

గా సంబందం నేను ఎవ్కటి జల్మల సేసుకున్న వున్నె —

పిల్లగాడు గిసొంటి మామూలు కల్లు గిల్లు తాగెటోడు టట!

బరాండి తాగుతడట! మ్హా గొప్పగ సెప్పబట్టింది సుట్టపాయినె—

''ఆ...''

నోరు తెరిచి అబ్బురంగ ఇనబట్టిండు మా అయ్య—

మా అవ్వ కూడా అబ్బురపడి ఇంటాంది—

''గా తాగుడుకు జీతంలకెల్లి కర్సు పెడ్తడనుకున్నవా?''

''ఆ!''

''లే''

''మరే?..''

''మీద దొర్కుతయి గదా...''

గా పైసలు వెట్టి బరండి తాగుతడట... బిరియాని తింటడట!

మా సుట్టపాయినె పేటకు పోయినప్పుడు గది తాగించి గా తిండి తినిపించిండట—

గాయినె గొప్పతనం వూరించి వూరించి సెప్పబట్టింది మా సుట్టపాయినె—

''నీ లెక్క నా లెక్క గీ ఆకు సుట్టలు తాగుతడనుకుంటవా?''


''ఆ''

''అవల్ దర్జ సిగలేట్లు తాగుతడు— ఒక్క సిగిలెట్ ఎంతుంటదో ఎర్కేనా?.. సెప్తె నీ తల తిరిగి పోవాలె..''

సెప్పకున్నా మా అయ్య తల తిరిగిపోతది!

గాయినె ఇంటికచ్చినప్పుడు గంతకంత కరీదు మర్యాదలు మా అయ్యెక్కడ సేస్తడు!

''గయన్ని జీతంలకెల్లి కర్సు సేత్తడనుకున్నావా?''



"ఆ.."

"జీతం మొత్తానికి మొత్తం తెచ్చి నీ బిడ్డ సేతుల్నే పోస్తదు... ఇంగ గీ కర్సులంటవా?"

"ఆ..."

"మీద దొర్కుతయి గద— గయ్యే కర్సుపెడ్తదు..."

"ఆ!"

"నీ రొట్టె ఇరిగి నేతిల పడింది బావా గసోంటి అల్లుడుదొరుకుడు నీ అదురుట్టం అనుకో"

తలూపాడు మా అయ్య—

తల్కాయల ఏమీ లేదు మా అయ్యకు—

మా సుట్టపాయినె మా తెలివి కల్లోడు—

అట్నుంచి బరండి బిరియాని ఇటునుంచి కల్లు కూరలు గుంజుతాండు.

ఉండమంటె ఇంకో రోజన్నా వుండి గా సంబంధం గొప్పలు సెప్పేటట్టు వున్నడు—

మా అవ్వ బోలా మనిషి—

అయ్య లెక్కనే నోరెల్లబెట్టి అబ్బురంగ ఇంటాంది.

మా అవ్వ, అయ్య గట్ల తలూపుతాంటె మా సుట్టపాయెనకు సంబరంగ వున్నది

"మీ అల్లునికి టీబి వున్నది తెల్సా?"

"టీ బా!"

"గదే బావా.. బొమ్మలాడ్తాయి సూడు టీబీ ... టీబీ.."

"ఆ... ఆ ... గదా.."

"శనారం రోజు ఓ సినిమా... అయితారం నాడు రొండు సినిమలు సూపిస్తరు గండ్ల... నీ బిడ్డ బైటికి పోయేది లేదు— ఇంట్లనే కూసోని వారానికి మూడు సినిమలు సూడవచ్చు..."

"ఆహా"?

"గాయింత కట్నం ఇయ్యవా మరి!"

మా అయ్య సప్పుడు జేయలే— తప్పు సేసి నోని లెక్క తలొంచుకున్నడు—

"ఇంకోలుఇంకోలయితేగా టీబి గూడా కొనియ్యమందురు.."

"ఆ!!"

"మీ అల్లునికి వున్నది గాబట్టి అడగలే"

"హా"

మా సుట్టపాయినె సుట్టారిపోయింది—

మళ్ళ నిప్పెయ్యమన్నడు—

మా అన్నార్రి పొయ్యి గెలిగించి విప్ప..ళ్లు ..ంటబోయింది

సుట్టపోయినె సుట్టమీన విప్పుగల్లి ఏసు..ని గుప్పున గుప్పు పొగ తీసుకుంట సుట్టతాగిందు—

ఇంక బస్సు యాళ్లకాలే—

ముచ్చట్లు ఒడువలే—

"మీ అల్లుడు ఆపీసుకు ఎట్ల పోతడనుకున్నవ్?"

'ఎట్ల పోతాడు బాంచెను?"

"నడిసా"

"ఆ'?

"వూహూ"

"బస్సులా?"

"ఆ"

"వూహూ... కాదు'?

"మరె"


"డుగ్ డుగ్ మోటార్ మీన..."

"అగ్గో డుగ్ డుగ్ మోటారువ్నాది!"

"ఆ మరేమనుకున్నవ్!... సిన్న డుగ్ డుగ్ మోటార్ మీన పోతాడు.. ఇక్కి అంటారుసూడు.. గది!"

"అట్లనా!"

"ఆ.."



## ఛాలెంజ్!

శ్రీలతని సందిగ్ధంగా అడిగింది సుశీల "మూడు నెలల్లోగా సుధీర్‌ని పెళ్ళాడతానని నువ్వుచేసిన ఛాలెంజ్ ఏమైందే!"

"పెళ్ళి కాకుండానే తల్లి నయ్యానే..."

".....!?!"

—శ్యాంసన్ (విశాఖపట్నం)

సాన గొప్పోడే అన్నట్లు తలూపిండు మా అయ్య–

మా అవ్వ మొగం సూసిండు–

అవ్వ సంబురంగ అయ్యనుసూసింది–

''గది దేంతోటి నడుస్తదో ఎర్కేనా?'' అని అడిగిండు మా సుట్టపాయినె–

''దేంతోని బాంచెను?''?

''ప్రిట్రోలుతోని...''

''ఆ!!''

''గా ప్రిట్రోలు కర్సుజీతంలనుంచి పెడ్తడనుకుంటానవా?''?

''ఆ...'

''లే..''

''మరి?...''

''మీద దొర్కుతయి గదా గండ్లనుంచే...''

''ఆ...''

''మరి గసోంటి అల్లునికి గీయింత కట్నం ఇయ్యవా బావా?... నువ్వు సెప్పక్కా.. ఇయ్యాల్న లేదా?''

మా అయ్యను నిలదీసిండు...

మా అవ్వను నిలదీసిండు మా సుట్టపాయినె..!

''గాయినకు సొంతంగ టీబి వుండె... సొంతంగ డుగ్ డుగ్ మోటారుండె... ఇంక మీరు పెట్టేది ఎంది సెప్పు? గా కట్నమే గదా?''

ఔ... తలూపిండు మా అయ్య

''గయన్నీ మొదాటి సంబందం వోళ్ళు పెట్టిన్లనుకో.. గయ్యే లేకపోతే మీకు మరింత కర్సయ్యేది గద?''

''మొదాటి సంబంధమా!?''

''ఆ..''

''గా పిలగానికి గిది రెండో సంబంధమా?''

''ఆ అయితే ఏంది?– పిలగాడేమన్న ఈడు బోయినోడా? మొదాటి పెండ్లం బోతే మళ్ల సేసుకోరా?''

''పోయిందా! ఎందుకో?'' అని అడిగిండు మా అయ్య

''పసిద్ది కట్టమై పాణం పోయింది. గా పిల్లగాడేం సేస్తడు దానికి? ఏడాదే అయింది పెండ్లయి గంతే పేటల్నే పురుడు పోయిస్తనంటె ఇన్లే.. గా పోరి అవ్వ, అయ్య వూరికి తీస్కపోయిండ్లట... ఆడ దావకాన లేకపాయె.. ఇక డాక్సరి లేకపాయె.. కాన్పు కట్టమయి



పేటకు తీసుకచ్చేటాలకే పాణం పోయింది..''

''అయ్యో పాపం..

గోడమీది బల్లి కిటకిట అన్నది

''కిష్ట కిష్ట'' అన్నదు మా ముట్టపాయినె... తాను పచ్చేనే తుక్కుతావ అన్నట్లు

''రొండో సంబంధమైనా పిలగాడు ముసలోడా? ముక్కోడా.. సూస్తిరి గదా వయసు పోరదు పెళ్ళయి ఏడాదే అయ్యో'' అని సుట్టపాయినె మా అయ్య మొకం అవ్వ మొకం సూసింది—

గుప్పు గుప్పున ఒగసారి సుట్టతాగింది—

''వొద్దనుకుంటే సెప్పుండి... మీ ఇష్టం మత్తుగున్నరు.. గా పిల్లగానికి పిల్లనియ్య— గింత కంటె డబుల్ టిబిల్ కట్నం ఇస్తనని గూడ కూసున్నరు— ఏదో మనం దగ్గరోళ్ళం అని గీ సంబంధం ఆగబట్టిన లేకుంటె ఎన్నడో ఎగిరి పోయేది''

మా సుట్టపాయినె మాకు సేసిన మేలును గొప్పగ సెప్పుకోబట్టింది—

''పెండ్లయి యాడాదే అంట గందుకే గా పిల్లగాడు పెండ్లయినోని లెక్క లేనేలేదు'' మా అవ్వ సగ సెప్పబట్టింది

గా సుట్టపాయినె మా అవ్వతరపు సుట్టమాయె మరి!

''పిల్లగాడు ముదురుగున్నడా? లేతగున్నడా?'' సుట్టపాయినె అడిగింది—

ముందుగాల తలూపి ఆటెంక...

''లేతగనే వున్నడు.. అన్నడు మా అయ్య—

''ఈడు పోయినోళ్ళే గింతకంటే ఇమ్మడి ముబ్బడి కట్నం గుంజి పెళ్లాం వుండగనె ఇంకోదాన్ని సేసుకోబట్టిరి! గీ పిల్లగాడు గట్లేవన్న సేస్తాండా! నువ్వేం సెప్పక్కా?''

''ఏవ్వద్దే అన్నా... మవ్వు ఎట్లనన్న సేసి గీ సంబందం పోనీయకు..'' అన్నది మా అవ్వ—

గింతకంటే మంచి పంబందం గీ కట్నంతోటి పేటల దొర్కుతదా?''

దొరుకది అన్నట్లు మా అయ్య తల అడ్డంగ తిప్పింది—

''మరి కాయం సేయనా?'' కొసాకరికి అడిగింది సుట్టపాయినె—

''అయ్యో గా అనుమానం ఎందుకన్నా?'' అన్నది మా అవ్వ—

''అనుమానం ఏం లేదు వాయి...'' అన్నాడు మా అయ్య—

''గా సంబంధం కాయం సేయి అన్నారు మా అవ్వ, అయ్య కొసాకరికి—

మా సుట్టపాయినె సుట్ట ఆర్పి మా అయ్య ఇచ్చిన పొగాకు కాడలు కీసల ఏసుకున్నాడు—

''బస్సు శార్జీకి వుండనియ్యి బావా'' అని పది రూపాయలు సేతుల పెట్టింది మా అయ్య—

ఎందుకు— ఎందుకుతీయి అనుకుంటానే గా లోటు గూడ కీసల ఏసుకున్నాడు మా సుట్టపాయినె..

గాయినెను బస్సుదాకా సాగనంపి వొచ్చిండ్లు మా అయ్య, అవ్వ.

మా అమ్మోరి కోడిపిల్లలను ‘బబబబ అని పిలిసి గింజలు సల్లుతాంట.

నేను జాలట్ల బండమీన కూసొని బట్టల పిండుతాన—

గావాళ్ళ మాటలన్ని ఇన్న గదా... నా మొకం ఎట్లున్నదో మా అయ్య సూడలే... ఇట్టమే కద బిడ్డా అని అడగలే—

అడుగుతే ఇట్టం కాదని సెబుతూ—

బిడ్డల మనసు తెల్సుకోవాలె అని వుండది అయ్యలకు—

ఆడపిల్లల పెండ్లి సేసుడంటె ఎట్టైకి కోళ్ళు, గొర్ల ఇచ్చినట్టే!

మా అవ్వతోని సెప్పి మా అయ్య పొలంకాడికి పోయిండు—

ఇగ గయ్యే ఆకరు మాపులు అనుకుంటాండో మా అయ్య!

పొలాన్ని బగ్గ సూసుకొని వొత్తడు గావచ్చు—

దానికి ఇగ బ్యారం పెట్టినా పెద్దడు—

సుట్టపాయినె పోంగనె మా ఇంటికి పట్టిన తుప్పు పోయినట్లయింది.

“బట్టలు పిండుతానవా బిడ్డా...” మా అవ్వ నవ్వు మొకం తోటి నా తానికి వొచ్చింది—

నేనొగపారి మా అవ్వ మొకాన్ని సూసి తలదించుకున్న—

బట్టలు జాడిస్తాన—

“అక్క ఎంత అదురుట్టమంతురాలే...” అన్నది మా అవ్వ — మా సెల్లె అమ్మోరితోటి—

మా సెల్లె అమ్మోరి సప్పుడు జేయలే—

అది గింజలు తింటాన కోడిపిల్లల సూత్తాంది—

అటెంక నేను పిండిన బట్టలు ఆరేసింది—

దాని మొకం నేను సూడలే—

నా మొకం అది సూడలే—

## కళ్ళకో చిట్కా!



మీ కళ్ళకింద నల్లటి చారలుపడి మీ వయసు పెరిగినట్లు అన్పిస్తోందా? ఈ విషయంలో మీరేం వర్రీ అవనవసరం లేదు! ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు పెట్రోలియం జెల్లీ, ఆముదాల్ని కలిపి ఆ నల్లటి చారల మీద రాయండి! రెండు మూడు వారాల్లో చారలన్నీ మాయమవుతాయి!

—జూపిటర్.

గప్పట్నుంచి మొదలువెడితే...

పొద్దుగుంజావుల సందెకాసు తీసేదాంక మా అవ్వెగా సంబంధం ముచ్చటే మాట్లాడబట్టింది—

మా అవ్వ తరపు సుట్టపాయినె తెచ్చిన సంబంధం గద మరి!

దేవుని మీన బారమేసి ఇగ నా మనసుల మాట బైట పెట్టాల్సనే అనుకున్న—

అమ్మోరిని ఇగ ఇసారించలె — అయ్య ఏమంటడు అని ఇసారించలె — అవ్వ ఏమైతదని ఇసారించలె — మనుసు రాయి చేసుకున్న—

అక్కా! అక్కా! అని మా అమ్మోరి లేపెదాక మేల్కరాలె—

"అక్కా! ఏందె? గింత పొద్దెక్కేదాంక పండుకున్నవ్!" మా అమ్మోరి ఇసిత్రంగ నా వొంక సూడబట్టింది.

"ఏంలే సెల్లే! మేల్క రాలే"— అన్నా — "ఆకిలి వూడ్సినట్టున్నవ్ గద?"

"ఒక్క ఊడ్సుడేనా? సాన్పుగూడ సల్లితి — ముగ్గులు గూడ పెడ్తి—"

ముగ్గులు అనంగానే గుండె కలుక్కుమన్నది. సెంద్రయ్య కోసమని ఏగిల్లి బారంగలేసి సాన్పుసల్లి, ముగ్గులు పెడ్తి — సూసుకుంట కూసుంటి! సూసి సూసి కండ్లు అవిసిపోయినై—

"ఏందె అక్కా! ఏమైందె ఇయ్యాల నీకు? ఏందో అనుకుంటావవ్! ఎట్లెట్లనో సూస్తావవ్? దెయ్యం గిట్ల పట్టినాదె నీకు?" అన్నది మా అమ్మోరి—

"లే సెల్లె! ఏం లేదె!" అనుకుంట పక్కమీన్నుంచి లేసిన — లేసి సిగ ముడ్సుకొని — గోడ అద్దంల మొహం సూసుకొని—

"సెల్లే! నీకో మాట సెప్పనా?" అన్నా — అమ్మోరి సెప్పు సెప్పు అన్లే — సెప్పకు అన్లే — నాకు ఎరికే అన్నట్టు సూడబట్టింది.

సెప్పాలె అనుకున్న మాట సెప్పలే — అనుకోని మాట నా నోటికచ్చింది.

"గాయినె తల్లి, గాయినె మన్వంటె సాన ఇది సూపించిరి గదా — గాయిన్ని మన్వే సేసుకోరాదు—"

అమ్మోరి నా కండ్లళ్ళకు సురసుర సూసింది. సూదుల్ని గుచ్చింది.

"నీకు కాందే నాకొచ్చినాది ఏగిరం — ఇంకోపారి గిసొంటి మాటలనకు — నీకిట్టం గాకపోతే అవ్వతోనో, అయ్యతోనో అనాదు — నాకా సంబంధం ఒద్దు అని — ఏమో నన్ను పట్టుకొని అంటవ్?"

"సంబంధం వచ్చలేదని ఎప్పుడంటి? గాయినె ఇట్టం గాదని ఎప్పుడంటి? పేట సంబంధం — పీవన్ నౌకరి — మీద దొర్కె పైసలు — ఇంట్ల టి.వి — టింగురంగ అని తిరిగెదానికి డుగ్‌డుగ్ మోటరు.. పెళ్ళంటె గియ్యేనె — మనుసు కాదు — మంచి సెడ్డా కాదు—"

"మన ఇట్టాన్ని ఎవలు ఇసారిస్తరే అక్కా — మన మనసుల్ని ఎవలు తెలుసుకుంటరే — మనకు ఆడపోరలకు మనసుంటాదె అక్కా — పేద పోరలకు మనసుంటాదె అక్కా?"

"ఈ ఆడపోరి... పేదపోరి అగ్గిపుట్టిస్తది సూడు — బాట సూపుతది సూడు — కులాలు కులాలని మనల పాపెటోళ్ళకు గునపాటం నేర్పుతది సూడు — కులాల్ని కలుపుతది సూడు..."

"ఏందక్కా ఏందె? వాత్రి కల గిట్ల కన్నవావె"

"అవ్ — కలే అనుకో సెల్లె — అది నీ కలగూడా కావాల్నె — మన ఊళ్లె పదుసోళ్లందరికల గావాల్నె..."

"ఓర్నాయినో — ఓరి దేవుడో — మా అక్కేనా?... గది మా సూరమ్మేనా!" ఇసిత్రంగా సూడబట్టింది సూరమ్మ.

ఆనాడు మా అవ్వగా పంబంధం గొప్పలు మళ్ల మళ్ల సెప్పబట్టింది—

సూసి సూసి...

"సాల్తియే... సెప్పిందే ఎన్ని సార్లు సెప్తవు..." అని కసురుకుంది మా సెల్లె అన్సూరి.


"ఏందె పోరి గట్లంటవు!..." అన్నది కోపంగా మా అవ్వ—

ఇంగగా వూసు ఎత్తలే—

* * * * *

ఒకనాడు రాతిరి...

రొండు జాములో... మూడు జాములో అయింది—



తలుపు తీసి సూసిన—

ఆకాసంల గోరు కొయ్యలున్నాయి—

సంతమామ సల్లంగ కనిపించిండు... ఎన్నెల కాస్తాంది—

మా సెల్లె అమ్మోరి దిక్కుసూసిన — మంచి నిద్రల వున్నది.

అరుగుమీన అవ్వ సోయి లేకుంట పన్నది —

అయ్య గుర్రుకొడుతాండు—

ఎక్కల్లేని దైర్నం వొచ్చింది... గుండె రాయి సేసుకున్న...

నిండ దుప్పటి ముసుగు పెట్టుకున్న... తలుపు ఇంకొద్దిగ తెరిసిన... పాత తలుపు... కిర్‌కిర్ అని నా పాణం తీసింది.

బయపడి అటేటు సూసిన... అరుగుమీన మా అవ్వ మెసిలినట్లాయె. వూపిరి బిగవట్టి అట్లనే నిల్సున్న. జెర సేపటికి అవ్వ గుర్రు కొడ్తాంది.

అడుగు ముందటేసిన... అయ్య పరాయించిండు... గుండెల రాయి పడింది. నిలువూత వొణకబట్టిన... కానీ.. అయ్యకు తెలివిరాలే...

గుర్క ఇనపడ్తాంది.

అమ్మయ్య అని గుండెల మీన సెయ్యేసుకున్న.

ఇంకో అడుగు ఏసిన్నో లేదో... మా సెల్లె అమ్మోరి బొర్రింది.

సటుక్కున ఎన్కకు తిరిగి మంచం మీన కూసున్న... మా అమ్మోరి అటేటు బొర్రి... నా మీన సెయ్యేసి పడుకున్నది.

జెరసేపటికిదాంక కదలకుండ మెదలకుండ కూసున్న

అటెంక మెల్లంగ దాని సెయ్యితీయవోయిన

అది బగ్గ పట్టుకున్నది.

తెలివితోటె వున్నదా? నిద్ర వోతాందా?

మెసలకండ అట్లనె కూసున్న

సప్పుదు సడిలేదు. సీమ సిటుక్కున్నా ఇనిపించే నిస్సద్దు!

గంత నిస్సద్దుల నా గుండె సప్పుదు నాకే ఇనిపించబట్టింది.

కడుపుల దన్‌దన్‌మంటాంది.

ముండ్లమీన కూసున్నట్లున్నది.


జెరసేపటికి అమ్మోరి నా మీన ఏసిన సెయ్యి తీసింది...

దాని మొకమే సూసుకుంట మెల్లంగ లేసిన... తలుపుదాక నడిసిన.

అమ్మోరి ఇగ మెసులలే...

అరుగు మీనకి సూసిన

అవ్వ, అయ్య విందు నిద్రలున్నరు.
దుప్పటి పర్దుకున్న మునుగు లెక్క కప్పుకున్న
బయట అదుగేసిన
ఎన్క మంచి అలికిడయింది.
నా పంచ ప్రాణాలు పోయినయి.
బొమ్మ లెక్క అట్లనె నిలబడిపోయిన...
గది పిల్లి పేసిన పప్పుడు
గోడ దూంకి పోయింది.
ప్రాణం లేపి వొచ్చినట్లయింది.
అడుగుల అడుగు... అడుగుల అడుగు... అయిదడుగులు ఏసిన.. ఆరడుగులు ఏసిన... ఏడడుగులేసి... పెద్దర్వాజ దాటిన...
ఇక ఎన్కకు సూడలే
పరపర పోవట్టిన...
సెల్కల తోవ బట్టిన
నా దైర్నమె నాకు తోడు
ఇక నేను ఎటు సూడలె... తోవ పట్టి పోతనే వున్న
గారాతిరి సెంద్రయ్య సెల్కల కావలి వున్నడని తెలిసింది.
మంచె మీన వుంటడు.
గా మంచె కాడికి దబ్బ దబ్బ నడుస్తాన...



## వార్డెన్!

రాధ శాంతిని ఆశ్చర్యంగా అడిగింది "పక్కింటావిడ సామాన్లు కొనుక్కురావడానికి బజారుకు రాగా నేనెప్పుడు చూడలేదు"
"వాళ్ళాయన హాస్టల్ వార్డెన్‌గా వున్నంతకాలం ఆవిడ బజారుకి రావాల్సిన పనిలేదు'?
"....!?"

—కె.ఎల్.నారాయణ (నేరేడ్‌మెట్)

సెప్పుల్లేని అరికాలికి ముల్లిరిగింది.

ఆగలే

గా నొప్పి దిగమింగిన

నడుస్తనే వున్న

మంచె దిక్కు పోతనే వున్న...

గంత ధైర్నం ఎట్లచ్చిందో నాకే తెల్వది!

సీకటి పడ్తె అవుతలికి పోవాలె అన్నా మా సెల్లెను తోడు తీస్క పోయేదాన్ని గంత రాత్రి ఒక్కదాన్ని.. సెలకల్ల వడి నడుస్తాన...!

సిన్నప్పుడిన్న దయ్యాల కతలు యాదికి రాలే... బూతాల కతలు యాదికి రాలే.. పాముల కతలు యాదికి రాలే...

ఏది యాదికి రాలే.

తొవ్వ ఒక్కటె కన్పదుతాంది నాకు... గా తొవ్వెంబడి ఎవలో తీసుకుపోతానట్టు నడుస్తనే వున్న.

దుప్పటి ముసుగు పెట్టుకుని జెప్పజెప్పున నడుస్తాన...

గదే సెలక...

అంగో గదే మంచె...

అడుగులు తడబడుతానయి.

కాళ్లు సేతులు వొణుకుతానయి.

గుండెల గుట గుట.. గుట గుట అంటాంది.

గల్లెంబడి సిముటల సప్పుడు ఇనబడుతాంది.

దూరంగ వూళ్లె నుంచి కుక్కల మొరుగుడు ఇనబడుతాంది.

ఎన్నెల దారి సూపుతాంది.

గాలి సల్లంగ ఇసురుతాంది.

అయినా... నాకు సెమటలు పోయబట్టినయి.

గిట్ల తెగించి పోతాన...!

సెంద్రయ్య సేరువే అయితడో? సెరువుకే దారి సూపుతడో?

ఎన్క మంచి అయ్యే వస్తాండో...

ఎవలన్న సూపిరో.

మనసుల పింజం పింజం అంటాంది.

ఎన్కకు పో... ఎన్కకు పో.. సప్పుడు జేక మంచంల ముసుగుపెట్టి పడుకో... ఎవలు సూడకముందు ఇల్లు సేరుకో...

నా మనుసుల కొట్లాట మొదలయింది.

గింత దూరం వచ్చినవు... ఇంగ నాలుగడుగులు ఎస్తే నీకే ఎర్కయితది గద... కాయో పండో... కాయైతె బాయికో సెరువుకో దారి కాసుకునే వుండె... నిండ మునిగినంక సలేంది. పో... సెంద్రయ్య తానికే పో...

మెత్తగ కాలు కింద ఏమో మెసిలింది.

కొయ్య బారిపోయిన

పాము స్ర్రస్ర్ర ఎనుగులకు పాకిపోయింది.

పెయ్యి జలదరించింది.

ముచ్చెమటలు పోసినై...

జెరంతల గండం తప్పింది.

గుండెలు గుబగుబ కొట్టుకోబట్టినయి.

అడుగు ఎయ్య బయ్యం.. తియ్య బయ్యం...

అసేదిగా పాము వట్టినా... పీడ పోయేది.. ఏ తిప్పలు వుండకపోవు...

గంతల్నే నేననుకున్నది ఎదల మెదిలింది. గట్ల పిరికిదాని లెక్క అనుకున్న దానికి సిగ్గుపడ్డ...

జారిపోతాన దుప్పటి తీసి నిండ కప్పుకున్న...

జారిపోతాన గుండెను రాయి సేసుకున్న...

అదిరి పడతాన ఎద మీన సేయి ఏసుకున్న...

ముందుకే నడిసిన..

ఇంగ మూడే అడుగుల్ల మంచె!

## హాబీ



లండన్‌లోని హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ ఫిలిప్స్‌కి రైలు ప్రయాణం అంటే మహా భయంట. ఆయన జీవితంలో ఒక్కసారి కూడా రైలు ఎక్కలేదు. కానీ ఆయనకి రైలు టికెట్లు పోగుచేయటం మహాసరదా. 50వేల పైగా రైలు టికెట్లను సేకరించాడుట.

—అచ్యుతుని రాజ్యశ్రీ

రొండే అడుగులు...
ఒక్క అడుగే..
అమ్మయ్య!
మంచె కొయ్య అందింది.
దాన్ని పట్టుకుని మొసపోసుకుంట నిలుసున్న...
సెంద్రయ్యకు తెలివచ్చింది.
దిగ్గున లేచి కూసున్నడు...
''ఎవలు?''
ఉరిమినట్టు అడిగిండు.
నాకు బయ్యంతోటి నోట మాట రాలే.
''ఎవలు?''
గుతుప కట్టె పట్టుకోని మంచె దిగిండు సెంద్రయ్య.
''నే...ను... నేను సెంద్రయ్యా ... సూ...రమ్మను...'' అన్న.
బీరిపోయిండు సెంద్రయ్య
''నువ్వా సూరమ్మా?''
దుప్పటి ముసుగు కొద్దిగ తీసిన
''గింత రాత్తిరి!!''
సెంద్రయ్య తన కండ్లను తానే నమ్మలేకపోయిండు.
సెంద్రయ్య తన సెవులను తానే నమ్మలేకపోయిండు.
సెంద్రయ్య నేను నేనని నమ్మలేకపోయిండు!
''నీతోటి... నీతోటి మాట్లాడాల్నని వొచ్చిన'' అన్న.
''గిప్పుడా!!''
''మరెప్పుడు? పొద్దుగాల మా ఇంటి ముందట్నుంచే పోతవుగాని ఎప్పుడన్న ఆగుతావవా? మందలిస్తావవా?'' ఏడుపు ముంచుకొచ్చింది నాకు.
''ఎవలన్న సూస్తె ఏమనుకుంటరు? జెప్పున ఎల్లిపో'' అన్నడు సెంద్రయ్య.
''వుహూ పోను.. పోతె ఇక బాయిలకే'' అన్న.
ఏమనుకున్నడో ఏమో
దగ్గరకు తీసుకున్నడు.
నాకు దుకం ఆగలే.
సెంద్రయ్య ఎద మీద వాలి ఎక్కెక్కి వడి ఏడ్సిన...
''గిన్ని రోజులు నాకు దూరంగ ఎందుకున్నవ్'' అని అడిగిన.



"దూరంగా లేను సూరమ్మా... నిన్నే తల్చుకుంటాన. నిన్ను సూడాల్ననే మీ ఇంటి ముందట్నుంచి నడుస్తాన... కానీ మా అయ్య, మీ అయ్య మాటలు యాదికచ్చి సూడ బుద్ధి అయితలేదు"

గా మాటలు ఘా నడున పెరిగిన దూరాన్ని పెరిపేసినయి.

''సెంద్రయ్య''

లోకాన్నె మరసి సెంద్రయ్యను సూడబట్టిన...

పొలం కాడ తనను పట్టుకుని మా అయ్య అన్న మాటలు సెప్పిందు సెంద్రయ్య

''నాకు సంబంధం సూసిండ్లు'' అన్న సెంద్రయ్య మొహంలకు సూసుకుంట...

నా మనుసు తెలుసుకున్నదు.

''మన పెండ్లి అయ్యేదేనా... మీ అయ్య ఒప్పుకోడు మా అయ్య ఒప్పుకోడు. మునుపటి కంటె అళ్లకు కులం పట్టింపులు పెరిగిపాయె... గీ మీటింగులు పెట్టి మన మన కులాలు ఏందో బగ్గ యాదికి సేస్తాండ్రు.. ఇంగ ఎట్ల పెండ్లాడుతం సెప్పు? మారె... సూరమ్మా ఈ జల్మల ఇగ ఆశ లేదు'' అన్నదు సెంద్రయ్య.

''ఎవలు ఒప్పుకున్నా... ఒప్పుకోక పోయినా... మనం పెండ్లాడలేమా సెంద్రయ్య?''

''ఊళ్లెనుంచి ఎల్లిపోయా?''

''వుపూ ఉళ్లనే వుందాం?''

''మనల బతుకనియ్యరు''

''సంపుతరా? సంపని! నీ సేత తాళి కట్టించుకుని రొండు గడియలు బతికినా సాలు'' అన్న.

''సూరమ్మా'' అర్తిగ సూసిందు సెంద్రయ్య!

''నిజెం'' సెంద్రయ్య కండ్లల్లకు సూసుకుంట... అడుగు ముందుకేసిన...

ఎన్క మంచి నా జుట్టు ఒడిసి పట్టుకున్నట్లు అయింది.

మా అయ్య!!

నా సెంపల మీన ఈడ్చి కొట్టిందు..

అటెంక మా సెల్లె అన్నారి సెప్పింది.

అవ్వకు తెలివచ్చి సూసిందట.

సాయబాను అర్ర తలుపు తీసున్నది

దిగ్గున లేసి ఇంట్లకేసి సూసిందట.

పక్కల నేనులేను.

సెల్లెను లేపింది.

''అక్కేదే'' అని అడిగింది.

మా సెల్లె కండ్లు నలుసుకుంట అటీటు సూసింది.

''అవుతలకి పోయిందోవే''

''ఒక్కతి పోతదా? నిన్నో, నన్నో లేపుతది గద''

అవ్వ బైటికి పోయి సూసింది.

నేను కనబడలే

అయ్యను లేపింది.

సెల్లెను అడిగిండు అయ్య

''నాకు తెల్వదయ్యా'' అన్నది ఏడ్సొచ్చింది మా సెల్లెకు.

ఇంటి సుట్టూ అటేటు తిరిగి సూసింది మా అవ్వ...

పెరట్లకుపోయి సూసొచ్చింది.

''ఆడ గూడ లేదా?'' మా అయ్య గద్దించి అడిగిండు.

''అహా...లేదు''

''ఏడబోయిందే మరి?'' మా అవ్వ సిగ దొరికించుకున్నడు అయ్య.

''నాకు తెల్వదయ్య ఎన్నడూ గిల్ల పోలేదయ్యా'' మా అవ్వ గజగజ వొణుక్కుంట సెప్పబట్టింది.

మా అయ్య ఇనిపించుకోలే కిందపడేసి మా అవ్వ ఈపు మీన ఈడ్చి తన్నిండు.

మా సెల్లె పిగ పట్టుకుని ''సెప్పు అది యాడికి వోయిందో సెప్పు'' అని బెదిరించిండు.


బయంతోటి మా సెల్లెకు నోట మాట రాలె.

సూరుకున్న గొడ్డలి తీసి మా సెల్లెను నరకబోయిండు...

''నాకు తెల్వదయ్యా'' గజగజ వణుక్కుంటు రొండుపేతులు జోడించింది మా సెల్లె.

మా అవ్వ అయ్య మీనపడి గొడ్డలి గుంజుకోవోయింది.

మా అవ్వను ఇర్గమాకేసి ఏదో యాదికచ్చి సెలకల దిక్కు వురికచ్చిండట మా అయ్య.



మా సెల్లె అవ్వ ఎంటవడ్డరు
''తూ' అని సెంద్రయ్య మీన వుమ్మేసిందు మా అయ్య.
బండబూతులు తిట్టుకుంట సిగవట్టి నన్ను గ్రొర గ్రొర గుంజుకపోవట్టిందు.
''ఓయ్య అక్కనేం సేయకు'' అని అడ్డం వచ్చింది మా సెల్లె.
దాన్ని మోకాల్తోని నూకేస్తే అంత దూరంల వడ్డది.
మా అవ్వకు నోట మాట రాలే ఏడ్సుకుంట ఎంటవడ్డది.
''దీన్ని పోశమ్మకు బలిత్త'' అని గ్రొరగ్రొర వూళ్ళెకు గింజుకపోవట్టిందు మా అయ్య.
''ఇంకో ఆడపోరి గిసోంటి పని సేయకుంట గువపాటం కావాలె'' అన్నదు.
కాలాగక సెంద్రయ్య గూడ ఇటే వురికొత్తాందు.
గప్పుదు తెలతెలవారుతాంది.
పొలం పనులకు పోయెటోళ్ళంత సుట్టు గుమిగూడిండ్లు.
సాన్పులు సల్లే అమ్మలక్కలంత సుట్టు సేరిండ్లు
మా అయ్య కన్నబిడ్డను తిట్టరాని బూతున తిట్లు తిట్టుకుంట నన్ను పోశమ్మ గుడి బలి బండమీద కూలేసిందు.
సెంద్రయ్య అవ్వకు, అయ్యకు గీ సంగతి ఎర్కయి వుర్కొచ్చిండ్లు – గావాడోళ్ల వురికొచ్చిండ్లు
''నా కదుపున సెద బుట్టినవు గదరా'' సెంద్రయ్య అయ్య సెంద్రయ్య మీన సెయ్యి సేసుకున్నదు.
ఆ సెంప ఈ సెంప కొట్టబట్టిందు.
నేను గది సూసిన
లేసి వురికిన
సెంద్రయ్యకు అడ్డం విల్సున్న
''గిండ్ల సెంద్రయ్య తప్పేంలేదు. సెంద్రయ్య నన్ను రమ్మన్లె నేనే సెంద్రయ్య తావికి పోయిన'' అని తెగేసి సెప్పిన
''సెంద్రయ్య, నేను పెళ్లి సేసుకుంటం'' అన్న.
మా అయ్య మరింత రెచ్చిపోయి
''ఏందె పెళ్లి సేసుకుంటారు? వానిదే కులం నీదే కులమే''
కోపం తోటి రంకె లేసుకుంట నా మీనికి వొచ్చిందు
''మనందరిది ఒక్కటే కులం.. మనందరం కలసి మెలసి వుండెతానికే మేం పెళ్లి సేసేసుకుంటానం''
ఈరేశం ఏసి సెప్పబట్టిన

ఇన్నోళ్ళంతా బీరిపోయి సూత్తాండ్లు

బూతులు తిట్టుకుంటూ మా అయ్య నా సిగ దొరికిచ్చుకున్నడు.

''ఏం కూతలు కూత్తానవే ఆళ్లు మనం ఒక్కటా?''అని మూతి మీన గుద్దిండు.. మూతి పగిలి నెత్తురొచ్చింది.

''ఆళ్లు మన్సులే.. మనం మన్సులమే.. ఆళ్లు ప్యాదోళ్లే.. మనం ప్యాదోళ్ళమే... ప్యాదోళ్లు ప్యాదోళ్ళంత ఒక్కటి గాదా? కాదన్న పాపకారులను.. మనల పాయదీసె... పాపకారుల పట్టుకుని కొట్టుండ్లి.. నరుకుండ్లి.. దమ్ములుంటె గావాళ్లను పోశమ్మకు బలి ఇయ్యుండ్లయ్యా ... మమ్ములగాదు.. మమ్ముల గాదయ్యా.. మనం కలిసుండాలె అన్న మమ్ముల గాదయ్యా. మనం ఒక్కటి కావాల్నని లగ్గమాడే మమ్ముల గాదయ్యా పాపెటోళ్ళను పట్టుకోండ్లి... కొట్టుండ్లి బలియ్యుండ్లయ్యా మమ్ములగాదు.. మమ్ములగాదయ్యా..'' మా అయ్య కొట్టిన దెబ్బలకు వొసలు చిట్లి నెత్తురు కార్తాంటె గొంతు పెకిలించి గా మాటలన్న... ఇనెటోళ్ళ గుండెలదిరెటట్టు సీకటి బెదిరెటట్టు అన్న.

సుట్టూ సేరిన పదుసోళ్ల నిద్ర కండ్లు తెరిపెటట్టు అన్న

అవ్వ వోరు తెరిసి సూడబట్టింది. నా మాటలిని మా అయ్య నన్ను గొడ్డును కొట్టినట్టు కొట్టబట్టిండు గొడ్డలి లేపిండు.

''ఆగు'

పిడుగులెక్క వురికచ్చిండు సెంద్రయ్య. పులిలెక్క వురికచ్చిండు సెంద్రయ్య. సివంగి లెక్క వురికచ్చిండు సెంద్రయ్య.

మా అయ్య రెక్క పట్టుకుని ఆపిండు



రౌడీ!

ఆ నటుడ్ని విలేకరి అడిగాడు. 'మీరు రౌడీ పాత్రల్లో అంత సహజంగా నటిస్తున్నారు! ఇంతకుముందు ఏంచేసేవారు!''

''రాజకీయాల్లో ఎక్కువగా వుండేవాడ్ని!''

—పద్మశ్రీ (మాణిక్యారం)

''సూరమ్మ సెప్పింది పచ్చెం... మీ పెద్దలకు దమ్ములుంటే మనల పొపెటోళ్ళను పట్టుకోండ్లి... కలిపే మమ్ముల గాదు... నేను సూరమ్మా పెళ్లి సేసుకుంటం'' అన్నడు.

''ఏవన్నవుర లంబ్డికొడుకా'' సెంద్రయ్య తండ్రి సెంద్రయ్య మీనికి వొచ్చిండు...

గప్పుడు మా దోస్తాన్లు... మా ఈడు పదుసోళ్ళంత ముందుకచ్చి సెంద్రయ్య తండ్రిని ఆపిండ్లు..

ఎల్లడు, సాయిగాడు, లచ్చుం, బిచ్చపతి మా అయ్యను గూడ ఆపిండ్లు

సెంద్రయ్య గాలి లెక్క పోశమ్మ గుల్లె సొచ్చిండు.

గాతల్లి మెడలున్న తాళి తెచ్చి అందరు సూడంగ నా మెడల కట్టిండు.

పెద్దోళ్ళంతా నోళ్ల తెరసి సూడబట్టిండ్లు

పదుసోళ్లంతా సప్పట్లు కొట్టిండ్లు?

గయ్యే మాకు సన్నాయి సప్పుళ్ల

మా దిక్కు నీళ్ల నిండిన కండ్ల తోటి సూసిండ్లు.?

గయ్యే మాకు అచ్చింతలు.

గావాళ్లంతా మా సుట్టూ సుట్టాల్లెక్క సేరిండ్లు

మా అయ్య తలంచుకున్నడు.


మా సెల్లె అన్సూరి సంబ్రం పట్టలేక నన్ను కావలించుకుని ఎక్కెక్కి పడి ఏడ్సింది.

గప్పుడు బళ్లున తెల్లారింది.

తూరుపు ఎర్రవడింది.

కరకర పొద్దు పొడిసింది!

అయిపోయింది *



డిజైన్: ఆర్. తారా బాలకృష్ణ (హైదరాబాద్)